


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 274, పేజీలు - 08




ఆదివారం, మార్చి 22, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD



## తెలంగాణ ప్రజలందరికీ టెర్మ్ ఇన్సూరెన్స్!

### - సీఎం రేవంత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తారా.?

హామీ సాధారణ సంక్షేమ పథకాన్ని మించిన రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఒక్కసారిగా ఆర్థికంగా కుంగిపోకుండా రక్షించే సోషల్ సెక్యూరిటీ స్కీం అనొచ్చు.

**- తెలంగాణ రాష్ట్రమే మొదటిదా..**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌లో అత్యంత ఆకర్షణీయమైన ప్రకటన "ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్". డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రకారం, 2026 జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ ఈ పథకం వర్తిస్తుందనడం వల్ల ఈ

ఉపముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్టు తెలంగాణ యే దేశంలో మొదటిదా అంటే కాదని చెప్పొచ్చు. ఎందుకంటే నాగాలాండ్ ఇప్పటికే చీఫ్ మినిస్టర్స్ యూనివర్సల్ లైఫ్ ఇన్సూరెన్సు స్కీం (సీఎంఎల్ఐఎస్) పేరుతో 2024 ఆగస్టు 15న ఒక రాష్ట్రవ్యాప్త కుటుంబ-ఆధారిత బీమా మోడల్‌ను ప్రారంభించింది. ఆ పథకంలో కుటుంబ పోషకుడు మరణించినప్పుడు రూ.2 లక్షల జీవిత బీమా కల్పించింది. అయితే లబ్ధిదారుల సంఖ్యాపరంగా చూస్తే కేవలం 2.5 లక్షల కుంటుంబాలు మాత్రమే అంటే తెలంగాణ లబ్ధిదారుల్లో అవి కేవలం 2.1 శాతం మాత్రమే, అందువల్ల తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం కాదు కానీ కోటీ పదిహేను లక్షల కుటుంబాలు లక్ష్యంగా ఇంత పెద్ద స్థాయి పథకం మాత్రమే తెలంగాణ మాత్రమే అని చెప్పొచ్చు. ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజెజెబివై)తో పోల్చితే.. పీఎంజెజెబివై వ్యక్తిగత జీవిత బీమా పథకం. దానిలో ఏదేని కారణంతో బీమా పొందిన వ్యక్తి మరణిస్తే రూ.2 లక్షల కవరేజ్ ఉంటుంది. అందులో చేరేందుకు 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు వారై ఉండాలి. ఈ పథకం బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతా ద్వారా, ప్రతి సంవత్సరం రూ.436 ప్రీమియం మన బ్యాంకు ఖాతా నుంచి ఆటో-డెబిట్ అవుతోంది. అంటే ఇది అందరికీ అందే సార్వత్రిక పథకం కాదు; వ్యక్తిగతంగా నమోదు చేసుకుని పథకంలో చేరితేనే వర్తిస్తుంది. తెలంగాణ ప్రకటించిన పథకం మాత్రం మరింత విస్తృతమైంది. ఇది కుటుంబం ఒక యూనిట్‌గా, రూ.5 లక్షలు బీమా కవరేజీ వర్తిస్తుంది. పైగా ప్రభుత్వం దీన్ని సంక్షేమ హామీగా

2లో..

## ఇరాన్ పై దాడులను ఖండించిన ప్రధాని

### - ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్ కాల్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ఫోన్ చేసి మాట్లాడారు. ఆయనకు ఈద్, నౌరూజ్ శుభాకాంక్షలు తెలిపిన మోదీ, ఈ సందర్భంగా ఇరాన్ మౌలిక స్థావరాలపై జరిగిన దాడులను ఖండించారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం కోసం ప్రయత్నించాలని సూచించారు. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా ఇరాన్ దాడులతో పశ్చిమాసియాలో యుద్ధం మొదలైంది. ఈ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్ అధ్యక్షుడికి మోదీ ఫోన్ చేయడం ఇది రెండోసారి. ఇరాన్ ప్రెసిడెంట్‌కు ఫోన్ చేసిన మాట్లాడిన విషయాన్ని మోదీ ఎక్స్ (ట్విట్టర్)లో ట్వీట్ చేశారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియన్‌తో మాట్లాడి, ఈద్, నౌరూజ్ శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ పండుగ పశ్చిమాసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకొస్తుందని మేము ఆశాభావం వ్యక్తం చేశాం.. ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగించి, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగించే ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన

2లో..

## మాది శ్రమ ఫలితం.. మీది శిలా ఫలకం

### - సిద్ధిపేట పర్యటనపై హరీశ్ రావు బహిరంగలేఖ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటన గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కటింగ్లు చేయడానికేనని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, సిద్ధిపేట అభివృద్ధిపై ముఖ్యమంత్రికి ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. శ్రమ మాది.. శిలాఫలకం రేవంత్ రెడ్డిది అంటూ ఎద్దేవా చేసిన హరీశ్ రావు, శిలాఫలకాలపై రేవంత్ పేరు ఉండొచ్చు కానీ, సిద్ధిపేట ప్రజల మనోఫలకాలపై కేసీఆర్ పేరే ఉంటుందని స్పష్టం చేశారు. నర్మెట్టలో ప్రారంభించబోయే రూ. 300 కోట్ల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నుండి ఆయుష్ ఆస్పత్రి, జిల్లా జైలు వరకు అన్నీ గత ప్రభుత్వ హయాంలో నిధులు కేటాయించి పూర్తి చేసినవేనని ఆయన గుర్తు చేశారు. నాడు కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం అని ఎగతాళి చేసిన రేవంత్ రెడ్డి,

2లో..

## ఉరుములు, పిడుగులతో భారీ వర్షాలు

### - ఐఎండీ హెచ్చరికలు జారీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, ఈదురు గాలులకు సంబంధించి ఐఎండీ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే రోజుల్లో దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ తరహా వాతావరణం ఉంటుందని అంచనా వేసింది. తూర్పు, మధ్య, ఈశాన్య భారత్ లో వాతావరణ పరిస్థితులు తీవ్రం అవుతాయని ఐఎండీ తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. భారీ వర్షపాతం, ఉరుములతో

2లో..

## సాంకేతికతతో ఆధ్యాత్మిక వైభవం

### - తిరుమలలో సీఎం చంద్రబాబు సరికొత్త మార్పులు

- ప్రసాదం నాణ్యతలో రాజీ వద్దు
- పేదలకు అండగా సేవలు.. ధర్మప్రచారానికి పెద్దపీట
- శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలన్న సీఎం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటనలో భాగంగా శ్రీవారి క్షేత్రాన్ని ప్రపంచస్థాయి అత్యున్నత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సరికొత్త ప్రణాళికలను ఆవిష్కరించారు. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులు క్యూలైన్లలో ప్రవేశించిన క్షణం నుండి దర్శనం పూర్తయ్యే వరకు వారికి అందుతున్న సేవలను ఈ కేంద్రం ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని, సమస్యలను ముందస్తుగా గుర్తించి పరిష్కరించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. టీటీడీ అనుసరిస్తున్న ఈ ఆధునిక విధానాలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ , తిరుమల పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఆధ్యాత్మికత, సేవ, సాంకేతికత, స్థిరత్వం అనే నాలుగు ప్రధాన సూత్రాలపై ఆధారపడి రూపొందించిన ఈ వ్యవస్థ ద్వారా ప్రస్తుతం టీటీడీ పరిధిలోని 63 ఆలయాలను డిజిటల్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేశారు. భవిష్యత్తులో ఈ సేవలను దేశ రాజధానులు మరియు విదేశాల్లోని హిందూ సమాజానికి కూడా విస్తరించాలని

2లో..

## తిరుమలలో అత్యాధునిక ఫుడ్ అనాలిసిస్ ల్యాబ్

- తిరుమలలో ఫుడ్, వాటర్ అనాలసిస్ ల్యాబ్ ప్రారంభం
- రూ.25 కోట్ల వ్యయంతో టీటీడీ ఆధ్వర్యంలో ల్యాబ్ నిర్మాణం
- మనవడు దేవాన్ష్ పుట్టినరోజున కుటుంబంతో కలిసి శ్రీవారి దర్శనం



తిరుమల (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నప్రసాదాల నాణ్యతను మరింత పెంచే దిశగా కీలక అడుగు పడింది. తిరుమలలో స్టేట్ ఫుడ్ లాబరేటరీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్మించిన అత్యాధునిక వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. సుమారు రూ.25 కోట్ల వ్యయంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి, పప్పులు, ఇతర ముడిసరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించి, భక్తులకు అత్యున్నత

2లో..

## కాంగ్రెస్‌లో జీవనతరంగాలు

### - హైకమాండ్ బుజ్జగింపు చర్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్‌లో జీవన తరంగాలు కాకపుట్టిస్తున్నాయి. సీనియర్ నేత జీవన్ రెడ్డి అసంతృప్తి తీవ్రస్థాయిలోకి మారింది. ఉగాది పండుగ తర్వాత జీవన్‌రెడ్డి పార్టీ మారతారన్న ప్రచారం ఊపందుకుంది. ఈమేకు జీవన్‌రెడ్డి కూడా పార్టీ మార్పుపై ఉగాది తర్వాత నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు. దీంతో అధిష్టానం బుజ్జగింపు చర్యలు ప్రారంభించింది.

**- జీవన్ రెడ్డి అసంతృప్తి**

40 ఏళ్ల కాంగ్రెస్ అనుభవానికి ఉన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పార్టీలో గౌరవం లేకపోవడం, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరాక కాంగ్రెస్ వ్యవహారాలు కూడా ఆయనే చూస్తుండడంతో జీవన్‌రెడ్డి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను వేరుగా ప్రకటించి స్వతంత్రంగా పోటీచేయించారు. చైర్‌పర్సన్ పదవి కోసం పట్టుబట్టాడు. కానీ అధిష్టానం సంజయ్ చెప్పిన అభ్యర్థినే చైర్‌పర్సన్‌గా ఎంపిక చేసింది. దీంతో జీవన్‌రెడ్డిలో అసంతృప్తి

2లో..

## కొండెక్కిన కోడి ధర

### - హైదరాబాద్‌లో కేజీ ధర రూ.350



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రజలకు ముక్కలేనిదే ముద్ద దిగదు. కొందరు నాన్‌వెజ్‌కు దూరంగా ఉన్నా చాలా వరకు మాంసం తినేందుకు ఇష్టపడుతుంటారు. అయితే చికెన్ తినేవారికి నిజంగా ఇది చేదువార్తే అని చెప్పాలి. ఎందుకంటే చికెన్ ధరలకు రెక్కలొచ్చాయి. రంజాన్ పండుగ సందర్భంగా చికెన్‌కు గిరాకీ ఏర్పడటంతో ధరలు పెరిగినట్లు వ్యాపారుల చెబుతున్నారు. రెండు రోజుల క్రితం వరకూ కేజీ స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.320 వరకు ఉండగా ఏకంగా రూ. 30 వరకు పెరిగింది. హైదరాబాద్ నగరంలో శనివారం కిలో చికెన్ ధర రూ.340-350 మధ్య పలుకుతోంది.

2లో..

## అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్న బీఆర్ఎస్



- కేటీఆర్ కీలక ప్రకటన
- రేవంత్ బాధ్యతలు చేపట్టిన రోజే 6 గ్యారెంటీల ఫైలుపై సంతకం చేశారన్న కేటీఆర్
- ఇప్పుడు ఆ ఫైల్ ఎక్కడుందో తెలియదని విమర్శ
- ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదని మండిపాటు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లను ప్రవేశపెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటన చేశారు.

2లో..

## ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం

### - రాష్ట్రాలకు కేంద్రం లేఖ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా భారత్‌లో ఏర్పడిన ఇంధన సంక్షోభం సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 23 నుంచి వాణిజ్య ఎల్పీజీ సరఫరాను పెంచి, సంక్షోభానికి ముందున్న స్థాయికి 50 శాతం వరకు పెంచారు. ప్రభుత్వం ప్రధానంగా ఆహార సేవా రంగం, సామాజిక వంటశాలలపై ఫోకస్ చేసింది. తద్వారా సామాన్య ప్రజలకు ఊరట కలగనుంది. దాంతో అత్యవసర సేవలు ప్రభావితం కాకుండా ఉంటాయి.

2లో..

# తెలంగాణ ప్రజలందరికీ టెర్మ్ ఇన్సూరెన్స్!

ప్రకటిస్తోంది, ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ తేడా చిన్నది కాదు ఒకరకంగా చెప్పాలంటే ప్రజాసంక్షేమ విధానంలో చాలా పెద్ద ముందడుగు.

**- నిధులెలా సాధిస్తారు.. కేంద్ర పథకాన్ని కలుపుకుని ఇస్తారా?**

"ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్"కు సంబంధించిన పూర్తి విధి విధానాలింకా రూపొందించలేదు. కేంద్ర పథకం పీఎంజెజెబివైతో తెలంగాణ స్కీమ్‌ను కలపగలరా అనే ఆలోచనపై ఇప్పటికెలాంటి స్పష్టతా లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పలు వెసులుబాట్లు పరిశీలించొచ్చు. ఒకటి, రాష్ట్రమే సొంతంగా ఒక గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం నడపడం. రెండోది, పీఎంజెజెబివైని ఆసరా చేసుకుని దానికి రాష్ట్రం టాప్-అప్ కవరేజ్ ఇవ్వడం. మూడోది, అర్హులైన వారికి పీఎంజెజెబివై ప్రీమియం రాష్ట్రం చెల్లించి, మిగిలిన వర్గాలకు వేరుగా పథకం అమలుచేయడం. కానీ ఒక సమస్య ఉంది. పీఎంజెజెబివైలో వయో పరిమితి, బ్యాంక్ ఖాతా, కాన్సెంట్, అన్యువల్ రెన్యువల్ వంటి షరతులు ఉన్నాయి. తెలంగాణ బడ్జెట్ ప్రసంగంలో మాత్రం "అందరికీ" అనే మాట ఉంది. కాబట్టి రాష్ట్రంపై భారం మాత్రం భారీగానే వుండొచ్చు.

**- ఇదివరకే ఇలాంటి పథకాలున్నాయా.?**

పేదల కోసం, గ్రామీణ భూమి లేని కుటుంబాల కోసం, అసంఘటిత కార్మికుల కోసం, ప్రమాద బీమా అవసరమున్న వర్గాల కోసం గతంలో ఇలాంటి పథకాలు వచ్చాయి. కానీ "ప్రతి కుటుంబానికి జీవిత బీమా" అనే స్థాయిలో, రాష్ట్రం అధికారికంగా పెద్ద ఎత్తున హామీ ఇవ్వడం మాత్రం తెలంగాణనే మొదటి రాష్ట్రం. అందుకే తెలంగాణ ప్రకటన రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకోనుంది. పైగా కేవలం పేదలకే పరిమితం కాకుండా మధ్యతరగతి, ఎగువ తరగతుల వారికీ బీమా అందించడం సంక్షేమ పథకాల అమలులో ఓ పెద్ద మలుపు.

**- ఐదు ప్రధాన సవాళ్లు**

- మొదటిది కుటుంబ నిర్వచనం- కుటుంబం అంటే ఎవరెవరు?
- రెండోది కుటుంబ పోషకుడు (బ్రెడ్ విన్నర్)గుర్తింపు- ఒక కుటుంబంలో ఇద్దరు సంపాదిస్తే? మహిళే ప్రధాన ఆదాయ వనరు అయితే?
- మూడోది వయస్సు, రిస్క్, ప్రీమియం భారం - వయస్సు పరిమితి లేకుండా పెద్ద ఎత్తున కవరేజ్ ఇస్తే ప్రీమియం ఖర్చు గణనీయంగా పెరగొచ్చు.
- నాలుగోది లబ్దిదారుల జాబితా - లబ్ధిదారుల డేటాబేస్ బలంగా లేకపోతే క్లెయిమ్‌ల వద్ద వివాదాలు మొదలవుతాయి.
- ఐదోది, అంతకంటే ముఖ్యమైనది క్లెయిమ్ సెటిల్‌మెంట్ వేగం. ఇప్పటికే ఇలాంటి పథకం అమలవుతున్న నాగాలాండ్‌లో ఎదురవుతున్న ప్రధాన సవాలు.

మొత్తానికి పథకం విజయవంతంగా అమలైతే ఆరోగ్యశ్రీ పథకంతో రాజశేఖర్ రెడ్డికి, రైతు భీమా, రైతు బంధుతో కేసీఆర్‌కి వచ్చిన మంచి గుర్తింపు రేవంత్ రెడ్డికీ వస్తుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగా తెలుగు రాష్ట్రం మరోసారి దేశానికి ఆదర్శంగా నిలవగల స్థాయి ఈ అందరికీ ఉచిత జీవిత బీమా పథకానికుంది. కాబట్టి అవరోధాలు లేకుండా అమలు చేయడంలోనే రేవంత్ సర్కార్ సత్తా నిరూపితమౌతుంది.

# ఇరాన్ పై దాడులను ఖండించిన ప్రధాని

దాడులను ఖండించాం, నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించి, జల మార్గాలు తెరిచి, సురక్షితంగా ఉండేలా చూసే ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాం. ఇరాన్‌లోని భారత పౌరుల భద్రత, రక్షణకు నిరంతరం ఇరాన్ అందిస్తున్న మద్దతును ప్రశంసించాం" అని పోస్ట్ పెట్టారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన రెండు రోజుల్లోనే ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా దాడి చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ దాడి గురించి మోదీకి ముందే తెలుసా? అనే ప్రచారంపై ఇజ్రాయెల్ స్పష్టత ఇచ్చింది. ఫిబ్రవరి 28న ఉదయం ఇజ్రాయెల్ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, 26న భారత ప్రధాని పర్యటన ముగించుకుని వెళ్లిపోయారని తెలిపింది. మరోవైపు, ఇరాన్‌పై ఇజ్రాయెల్- అమెరికాలు దాడులను తీవ్రతరం చేశాయి. శనివారం మరోసారి నంతాజ్ అణు స్థావరంపై ఇజ్రాయెల్ దాడిచేసినట్టు ఇరాన్ అటామిక్ ఎనర్జీ ఆర్గనైజేషన్ తెలిపింది. "మన దేశంపై అమెరికా, అధికారాన్ని చేజిక్కించుకున్న జియోనిస్ట్ పాలన జరిపిన నేరపూరిత దాడుల నేపథ్యంలో ఈ ఉదయం నతాంజ్ అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు"" అని తస్నిమ్ వార్తా సంస్థ ప్రచురించిన ఒక ప్రకటనలో ఆ సంస్థ పేర్కొంది. అయితే, రేడియోధార్మికత లీక్ అయినట్లు ఎటువంటి నివేదికలు లేవని తెలిపింది. ఈ స్థావరంపై ఈ మూడు వారాల్లో దాడులు చేయడం ఇది రెండోసారి. ఇదిలా ఉండగా, హిందూ మహా సముద్రంలోని అమెరికా- బ్రిటన్ సంయుక్త స్థావరంపై ఇరాన్ దాడి చేయడం యావత్తు ప్రపంచాన్ని విస్మయానికి గురిచేస్తోంది. ఎందుకంటే ఇరాన్ భూభాగం నుంచి ఇది 4 వేల కిలోమీటర్ల దూరంలో ఉండటం, వారి దగ్గర అంత దూరంలోని లక్ష్యాన్ని ఛేధించే క్షిపణులు ఉన్నాయనేది ఇప్పటి వరకూ తెలియకపోవడం కారణం.

# మాది శ్రమ ఫలితం.. మీది శిలా ఫలకం

ఇవాళ అదే కాళేశ్వరం జలాలతో నడిచే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఏ ముఖం పెట్టుకుని ప్రారంభిస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఫ్యాక్టరీ కోసం భూసేకరణ చేసి, కాళేశ్వరం కాలువను పొడిగించి నీరందించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి ప్రారంభించబోతున్న సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఆయుష్ ఆస్పత్రి, పీహెచ్‌సీ భవనాలు అన్నీ తాను ఆరోగ్య మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించినవేనని, సిబ్బందిని నియమించకుండానే కేవలం ప్రచారం కోసం శిలాఫలకాలు వేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రైతు రుణమాఫీ అంశంపై ముఖ్యమంత్రిని హరీశ్ రావు నిలదీశారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, రుణమాఫీ పేరుతో రైతులను వంచించారని ఆరోపించారు. సిద్దిపేట నియోజకవర్గంలో 52 శాతం మందికి ఇంకా రుణమాఫీ కాలేదని, సీఎం పర్యటిస్తున్న నర్మెట్ట గ్రామంలోనే 350 మంది రైతులు దీని కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. వరుసగా మూడు సీజన్ల రైతుబంధు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ కక్షతో సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1070 కోట్ల విలువైన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా సిద్దిపేటలో పనులు మొదలైన వెటర్నరీ కాలేజీని ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గం కొడంగల్‌కు తరలించుకుపోవడం ఆయన స్థాయికి తగదని విమర్శించారు. రంగనాయక సాగర్ టూరిజం, శిల్పారామం, ఫోర్ లేన్ రోడ్లు వంటి ఆగిపోయిన పనులను వెంటనే పునరుద్ధరించాలని హరీశ్ రావు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉరుములు, పిడుగులతో భారీ వర్షాలు

కూడిన గాలులు, వడగళ్ల వానలకు అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. మార్చి 21 నుంచి 24 మధ్య సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కింలో విస్తారమైన వర్షాలు పడతాయని.. మార్చి 21న కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంగా పరివాహక ప్రాంతం, పశ్చిమ్ బెంగాల్ లో గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, ఒడిశాలో 70 కిలోమీటర్ల వేగంతో గాలులతో పాటు వడగళ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది.

ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, మిజోరాం, త్రిపురలలో ఉరుములతో కూడిన జల్లులు, బలమైన గాలులతో కూడిన వర్షపాతం ఉండనుంది. అలాగే అసోం, మేఘాలయా, అరుణాచల్ ప్రదేశ్ లో మార్చి 24న అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. తూర్పు, మధ్య భారత్ లోని బిహార్, జార్ఖండ్, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్ది రోజులు చెదురుమదురు వర్షాలు, బలమైన గాలులు ఉంటాయని ఐఎండీ అంచనా వేసింది. ఇక వాయువ్య భారత్ లో తడి వాతావరణం నెలకొని ఉంది. మార్చి 23న హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షం, హిమపాతం కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్ లో కూడా విస్తారమైన వర్షాలతో పాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేసింది . పెద్ద ఎత్తున ఉరుములతో కూడిన జల్లులు దేశవ్యాప్తంగా నమోదవుతున్నాయని ఐఎండీ శాస్త్రవేత్త అఖిల్ శ్రీవాస్తవ ఏఎన్ ఐ వార్తా సంస్థకు తెలిపారు.శ్రీవాస్తవ మాట్లాడుతూ "ఢిల్లీలో వర్షాలు కురవడంతో గరిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. ఈ సాయంత్రం కూడా ఇదే విధమైన వర్షపాతం సంభవించే అవకాశం ఉందని మా అంచనా.

అయితే, రేపటి నుంచి ఢిల్లీలో ఈ వాతావరణం తగ్గుముఖం పట్టి, వర్షాల సంభావ్యత క్రమంగా తగ్గుతుంది" అని వివరించారు. శనివారం ఆకాశం ప్రధానంగా మేఘావృతమై ఉంటుందని.. మరుసటి రోజు పాక్షికంగా మేఘమయంగా మారుతుందని శ్రీవాస్తవ జోడించారు. "నిన్నటితో పోలిస్తే, ఈరోజు గరిష్ట ఉష్ణోగ్రతలలో సుమారు 2-3 డిగ్రీల సెల్సియస్ తగ్గుదల ఉండొచ్చు. అయినప్పటికీ, రేపటి తర్వాత ఉష్ణోగ్రతలు మళ్లీ పెరగడం ప్రారంభిస్తాయి" అని ఆయన వివరణ ఇచ్చారు. తూర్పు ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ లోని కొన్ని ప్రాంతాలకు ఉరుములు, బలమైన ఈదురు గాలులు, వడగళ్ల వానల ముప్పు ఉన్నందున 'ఆరెంజ్ అలర్ట్' జారీ అయిందని ఐఎండీ శాస్త్రవేత్త ధృవీకరించారు. "తూర్పు భారత్ లో గాలుల వేగం గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వరకు చేరొచ్చు. ఇది ప్రమాదకరం" అని శ్రీవాస్తవ హెచ్చరించారు. దక్షిణ భారత్ లో, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలతో పాటు పలు రాష్ట్రాల్లో చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, తీరప్రాంత కర్ణాటక, గోవా, కేరళలో మాత్రం వేడి, తేమతో కూడిన వాతావరణం కొనసాగుతుందని ఐఎండీ తెలిపింది.

# సాంకేతికతతో ఆధ్యాత్మిక వైభవం

టీటీడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఆలయాలను కేవలం దర్శనీయ స్థలాలుగానే కాకుండా, భక్తులకు మానసిక ప్రశాంతతను ,ఆధ్యాత్మిక పరివర్తనను కలిగించే కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని సీఎం వివరించారు. సాంకేతిక వినియోగంలో భాగంగా ప్రవేశపెట్టిన గోవింద యాప్ భక్తుల రద్దీ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తోంది. ఏఐ సాంకేతికత సాయంతో భక్తులు వేచి ఉండే సమయాన్ని అంచనా వేసి, తక్షణ నిర్ణయాలు తీసుకోవడం ద్వారా దర్శన సామర్థ్యాన్ని పెంచుతున్నారు. ఉదాహరణకు, గత వైకుంఠ ఏకాదశి సమయంలో వేచి ఉండే సమయాన్ని 11 గంటల నుండి 8 గంటలకు తగ్గించడం ఈ వ్యవస్థ సాధించిన విజయానికి నిదర్శనం. దీనికి తోడు విమానాశ్రయ స్థాయి భద్రతా తనిఖీలు, స్మార్ట్ ఎంట్రీ సిస్టమ్స్, పేపర్‌లెస్ సేవలను అమలు చేస్తూ భక్తుల భద్రతను, సౌకర్యాన్ని మెరుగుపరుస్తున్నారు. ఎన్ఆర్ఐ దాత జయప్రసాద్ వెజెండ్ల, కార్య ఫౌండేషన్ సహకారంతో ఈ సేవలన్నీ భక్తులకు అందుబాటులోకి వచ్చాయి. ఆధ్యాత్మికతతో పాటు తిరుమల పర్యావరణ పరిరక్షణకు సీఎం చంద్రబాబు పెద్దపీట వేశారు. భవిష్యత్తులో తిరుమల కొండపై గాలి, శబ్ద కాలుష్యాన్ని పూర్తిగా నివారించేలా ప్రైవేట్ వాహనాలను పరిమితం చేసి, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని వంద శాతం పెంచాలని సూచించారు. పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా కాలుష్య రహిత తిరుమల లక్ష్యంగా ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. అన్నదానం, ప్రాణదానం వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, శ్రీవారి సేవకులకు వారి నైపుణ్యం ఆధారంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని కోరారు.

# తిరుమలలో అత్యాధునిక ఫుడ్ అనాలిసిస్ ల్యాబ్

ప్రమాణాలతో కూడిన ప్రసాదాలు అందించాలనే లక్ష్యంతో ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల వచ్చిన సీఎం వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. ముఖ్యమంత్రి హోదాలో మహాద్వారం ద్వారా నేరుగా ఆలయ ప్రవేశం చేసే అవకాశం ఉన్నప్పటికీ, తన ఆనవాయతీని కొనసాగిస్తూ సామాన్య భక్తుడిలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే స్వామివారి దర్శనానికి వెళ్లారు. సీఎం అయిన తొలిసారి నుంచి ఆయన ఇదే పద్ధతిని పాటిస్తున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించగా, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి ఏటా మనవడు దేవాన్ష్ పుట్టినరోజున అన్నదాన ట్రస్టుకు విరాళం ఇచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం కొనసాగిస్తోంది. ఈ ఏడాది కూడా ఒకరోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షల విరాళాన్ని అన్నదానం ట్రస్టుకు అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 12 సార్లు ఈ విరాళాన్ని అందించారు. దర్శనానంతరం సీఎం, ఆయన కుటుంబ సభ్యులు కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనానికి చేరుకున్నారు. అక్కడ భోజనం చేస్తున్న భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించి, వారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మాడ వీధుల్లో నడుచుకుంటూ వెళుతున్న ముఖ్యమంత్రిని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. ఈ క్రమంలో, చంద్రబాబు తన సెక్యూరిటీ ప్రోటోకాల్ ను పక్కనపెట్టి, నేరుగా భక్తుల వద్దకు వెళ్లి వారితో కరచాలనం చేస్తూ, ఫొటోలు దిగుతూ ఆనందం కలిగించారు. ఈ క్రమంలో ఓ భక్తురాలు సీఎంకు కరుంగళి మాలను బహూకరించగా, ఆయన ఆప్యాయంగా స్వీకరించారు.

# కాంగ్రెస్‌లో 'జీవన'తరంగాలు

మరింత తీవ్రమైంది. ఈ క్రమంలో జగిత్యాలలో ఆయన ఇంటి ముందు కాంగ్రెస్ ఫ్లెక్సీలు తొలగించి 'జన జీవనుడు' బ్యానర్లు ఏర్పాటు చేశారు. మరోవైపు మక్క కొనుగోలు కేంద్రాలు, రైతు సమస్యలపై జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ధిక్కార స్వరం వినిపించారు.్య

**- సంజయ్ కుమార్ వివాదం**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ప్రధాన కారణంగా చెబుతూ జీవన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్ ప్రజల అభివృద్ధి హక్కులను కాజేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు చేశారు. ఈ విభేదాలు జీవన్ అనుచరుల్లో కూడా అసంతృప్తిని పెంచాయి,

**- అధిష్టాన బుజ్జగింపు**

పార్టీ మార్పు ప్రచారాలు జోరెత్తగా, మంత్రి శ్రీధర్‌ను అధిష్టానం రంగంలోకి దించింది. ఏఐసీసీ నేతలతో కలిసి మంత్రి శనివారం కరీంనగర్‌లోని జీవన్ ఇంటికి చేరుకున్నారు. పార్టీలో కొనసాగమని, భవిష్యత్‌లో మంచి పదవులు వస్తాయని సూచించారు. కత్తి వెంకటస్వామి సహా నేతలు అరగంట సమావేశాలు జరిపారు. ఈ చర్యలు జీవన్ నిర్ణయాన్ని మార్చే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

**- బీఆర్ఎస్‌లో చేరతారని**

ఇదిలా ఉంటే ఈ నెల 25న బీఆర్ఎస్‌లో చేరతారని జోరుగా ప్రచారం. కొందరు బీజేపీ అవకాశం ఉందని చెబుతున్నారు. జీవన్ అనుచరులతో మంతనాలు జరిపిన తర్వాత నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆయన మార్పు కాంగ్రెస్‌కు జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో షాక్‌గా మారవచ్చు.
జీవన్ రెడ్డి 4 దశాబ్దాల అనుభవం, గెలిపించే సామర్థ్యం కలిగిన నేతగా పేరుగాంచారు. ఆయన మార్పు కాంగ్రెస్ బలాన్ని బలహీనపరుస్తుంది, బీఆర్ఎస్ లేదా బీజేపీకి బలం చేకూరుస్తుంది. ప్రభుత్వ విధానాలపై ఆయన విమర్శలు పార్టీ అంతర్గత సమస్యలను బయటపెడతాయి. రాబోయే రోజుల్లో ఆయన నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని రాస్తుంది.

# ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం

**- పీఎన్జీకి ప్రోత్సాహం**

కేంద్ర ప్రభుత్వం పీఎన్జీ పైప్డ్ నేచురల్ గ్యాస్ వైపు మారడంపై ప్రజలను ప్రోత్సహిస్తోంది. దీని కోసం తప్పనిసరి రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా అమలు చేస్తున్నారు. పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ప్రకారం, ఈ అదనపు 20 శాతం ఎల్పీజీని అత్యధిక అవసరం ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తారు. వీటిలో రెస్టారెంట్లు, ధాబాలు, హోటళ్లు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఆహార ప్రాసెసింగ్, పాల యూనిట్లు, ప్రభుత్వ సబ్సిడీతో నడిచే క్యాంటీన్లు, సామాజిక వంటశాలలు, వలస కార్మికులకు 5 కిలోల సిలిండర్లు ఉన్నాయి.

**- కమర్షియల్ గ్యాస్ కేటాయింపు పెంచిన కేంద్రం**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 20 శాతం ఎక్కువ వాణిజ్య గ్యాస్ కేటాయింపును పెంచింది. దాంతో రాష్ట్రాలకు వాణిజ్య ఎల్పీజీలో అదనంగా 20 శాతం కేటాయింపులు లభిస్తాయి. దీంతో మొత్తం సరఫరా 50 శాతానికి చేరుకుంటుంది. రెస్టారెంట్లు, హోటళ్లు, ధాబాలు, పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఎల్పీజీ సిలిండర్ పొందడానికి రిజిస్ట్రేషన్, పీఎన్జీ కోసం దరఖాస్తు చేసుకోవడం తప్పనిసరి.కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం, 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహేతర ఎల్పీజీ సరఫరాకు ఆదేశాలు జారీ చేశాయి. మిగిలిన రాష్ట్రాల్లో ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లను అందిస్తున్నాయి. గత వారంలో దాదాపు 13,479 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ సిలిండర్లను సరఫరా చేశారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులకు ప్రాధాన్యత ఇచ్చారు. మొత్తం కమర్షియల్ ఎల్పీజీలో దాదాపు 50 శాతం ఈ రంగాలకు సరఫరా చేస్తున్నారు.

**- ఎల్పీజీ నిల్వలు- బ్లాక్ మార్కెట్ పై చర్య**

ఎల్పీజీ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ను అరికట్టడానికి దేశవ్యాప్తంగా అధికారులు నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ఇప్పటివరకు 3500 కంటే ఎక్కువ దాడులు నిర్వహించారు. దాదాపు 1400 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. చమురు కంపెనీల అధికారులు 2000 కంటే ఎక్కువ పెట్రోల్ పంపులు, ఎల్పీజీ ఏజెన్సీలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. తద్వారా సరఫరా సజావుగా కొనసాగుతుంది. ఎలాంటి లోపాలు జరగకుండా చూస్తారు. యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నా డొమెస్టిక్ ఎల్పీజీ, పీఎన్జీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అదే సమయంలో ఆసుపత్రులు, విద్యాసంస్థలకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.

# గుడ్‌న్యూస్..

## ఒకేసారి 3 నెలల రేషన్ పంపిణీ!

పేద ప్రజలకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించింది.రాష్ట్రాలకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ప్రజలకు సౌలభ్యం కల్పించడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు.ఈ విధానంతో లబ్ధిదారులు తరచూ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. రాబోయే మూడు నెలలకు సరిపడే బియ్యం, గోధుమలు వంటి ధాన్యాలు ఒకేసారి అందజేయనున్నారు.అదనంగా, ఈ కార్యక్రమాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## తెలఅసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు

# ప్రవేశపెట్టనున్న బీఆర్ఎస్

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్టుగా తెలిపారు. ఆరు గ్యారంటీల పేర్లు చెప్పి అడ్డగోలుగా ఓట్లు వేయించుకొని రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వంపైన ఒత్తిడి తేవడానికి ఈ ప్రవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడుతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తొలి రోజే ఆరు గ్యారంటీల అమలు ఫైల్‌పైన సంతకం చేశారని అన్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో అప్పటి గవర్నర్‌తో చెప్పించారని తెలిపారు. అయితే 800 రోజులైనా 6 గ్యారంటీలో అమలకు అతిగతీలేదని ఆరోపించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. స్పీకర్ కార్యాలయం, మండలిలో చైర్మన్ కార్యాలయంకు వెళ్ళి ఈ బిల్లును అనుమతించాలని కోరుతామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ ప్రవేట్ మెంబర్ బిల్లును సభలో అనుమతించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రభుత్వం ఆమోదించి ప్రజల పట్ల చిత్తశుద్ధిని చాటుకుందని అన్నారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రభుత్వాలు ఆమోదించే సాంప్రదాయం ఇప్పటికే రాష్ట్రంలో ఉందని తెలిపారు.అందుకే ఈ ఆరు గ్యారెంటీల అమలు కోసం తాము పెడుతున్న ప్రైవేటు మెంబర్ బిల్లును కాంగ్రెస్ పార్టీ ఆమోదించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు యువకులు ఇలా ప్రతి ఒక్క వర్గం తరఫున ఈ బిల్లును మేము ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు చట్టం అయితే రైతన్నలకు రైతుబంధు ఎగ్గొట్టడానికి ప్రభుత్వానికి వీలుండదని అన్నారు. ఈ చట్టం వలన అన్నదాతలకు, ఆటో అన్నలకు, మహిళలకు, విద్యార్థులకు ప్రతి ఒక్కరికీ లబ్ధి కలుగుతుందని చెప్పారు. ఈ బిల్లును తాము ప్రవేశపెట్టిన తర్వాత అన్ని పార్టీల నేతలను కలుస్తాము, మద్దతు ఇవ్వాలని కోరుతామని తెలిపారు. అవసరమైతే లేఖలు రాస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఇలా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ ఈ బిల్లు అమలు కోసం స్థానిక ఎమ్మెల్యేలపైన ఒత్తిడి చేయాలని కేటీఆర్ అన్నారు. ఈ బిల్లుకు సంబంధించి కూడా ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి ఖచ్చితంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఖచ్చితంగా ఈ బిల్లును అసెంబ్లీలో అనుమతించి చట్టంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ శాసనసభలో అనుమతించకుంటే చట్టపరంగా ఉన్న ఇతర మార్గాలను కూడా ఉపయోగించుకుంటామని తెలిపారు.

# కొండెక్కిన కోడి ధర

ఇక నాటుకోడి ధరలు అయితే భారీగా పెరిగాయి. కేజీ ధర రూ.800 వరకూ చెబుతున్నారు. ఎండల తీవ్రతకు కోళ్లు మృత్యువాత పడటంతో డిమాండ్ తగిన విధంగా సప్లయ్ లేకపోవటంతో చికెన్ ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం రంజాన్ మాసం కావటం, హలీల్, ఇతర వంటకాల కారణంగా చికెన్ వినియోగం పెరిగిందని అంటున్నారు. అలాగే వివాహాలు, ఇతర శుభకార్యాల సీజన్ కావడంతో చికెన్‌కు డిమాండ్ విపరీతంగా పెరిగిందని చెబుతున్నారు. రవాణా ఖర్చులు పెరగడం, కోళ్ల దానా ధరలు పెరగటం కూడా ఈ పరిస్థితికి కారణం అంటున్నారు. కేజీ చికెన్ ధరలు దాదాపు అరకిలో మటన్ రేటుకు చేరువవుతుండటంతో చాలామంది వినియోగదారులు చేపలు వంటివి కొనుగోలు చేస్తున్నారు. ఇక తెలంగాణలో మాంసాహార ప్రియుల సంఖ్యతో పాటు ఉత్పత్తి కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. తాజాగా రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే 'తెలంగాణ సామాజిక, ఆర్థిక నివేదిక - 2026'లో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మాంసం వినియోగం కేవలం 2.30 లక్షల టన్నులుగా ఉండగా 2024-25 నాటికి అది ఏకంగా 11.01 లక్షల టన్నులకు చేరుకుందని నివేదికలో వెల్లడైంది. పశుసంపద విషయంలోనూ మన రాష్ట్రం దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను చాటుకుంటోంది. గొర్రెల సంఖ్య విషయంలో దేశంలోనే తెలంగాణ తొలి స్థానంలో నిలిచింది. అలాగే కోళ్ల పెంపకం, వినియోగంలో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది. 2019 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రస్తుతం 3.26 కోట్లకు పైగా పశుసంపద ఉంది. పదేళ్ల క్రితం 1,006 కోట్లుగా ఉన్న గుడ్ల వినియోగం తాజాగా 1,935.26 కోట్లకు పెరిగింది. పాల వినియోగం 39.24 లక్షల టన్నుల నుంచి 59.35 లక్షల టన్నులకు పెరిగింది.

# ముస్లింలకు అండగా కూటమి ప్రభుత్వం

**తరుపతి** ముస్లింలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రంజాన్ సందర్భంగా ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రార్థనలు జరిపారు. ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పాటు ఆత్మపరిశీలకు చోటు ఇవ్వడమే కాకుండా దేవునికి దగ్గరయ్యే సమయంగా రంజాన్ మాసం నిలుస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# భార్య చనిపోయిందని ఎస్ఐ సూసైడ్

**కరీంనగర్** కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ జమ్మికుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈనెల 17న ఆయన భార్య దివ్య కడుపునొప్పి భరించలేక గన్నేరు పప్పు తిని ఆత్మహత్య చేసుకోగా, మనస్తాపానికి గురైన ఎస్సై సైతం ప్రాణాలు తీసుకున్నారు. వరుస మరణాలతో ఇద్దరు చిన్న పిల్లలు అనాథలయ్యారు. మృతదేహాన్ని జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై

# బీఆర్ఎస్ నేతల తిరుగుబాటు

**కరీంనగర్** హుజురాబాద్లో బీఆర్ఎస్ నేతల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కౌశిక్రెడ్డి వ్యవహారశైలిపై బీఆర్ఎస్ నేతల అసంతృప్తి బయటపడింది. 100 మంది నేతలు, కార్యకర్తల రహస్య సమావేశం నిర్వహించారు. పార్టీలో వన్ మెన్ షో చేస్తూ కేడర్ని పట్టించుకోవడం లేదని విమర్శలు గుప్పించారు. వ్యక్తిగత విషయాలను రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కౌశిక్రెడ్డి వైఖరిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసే యోచనలో సీనియర్లు నేతలున్నారు. కాంగ్రెస్ నాయకత్వంతో సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. మంత్రి సమక్షంలో కాంగ్రెస్ చేరే అవకాశం వుందని టాక్..

## జియాగూడలో అక్రమ సమోసా

# తయారీ కేంద్రంపై దాడి

**- లక్షల విలువైన అపరిశుభ్ర ఆహార నిల్వలు సీజ్**

**- నిందితుడి అరెస్ట్**



**హైదరాబాద్** సిటీ పోలీస్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన ఊ-ఈయా (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్), కుల్సుంపురా పోలీసుల సమన్వయంతో జియాగూడలోని ఒక అక్రమ ఆహార తయారీ కేంద్రంపై మెరుపు దాడి చేసి, దానిని సీజ్ చేసింది.ఆపరేషన్ వివరాలు:విశ్వసనీయ సమాచారం మేరకు, 20-03-2026 సాయంత్రం సుమారు 18:00 గంటలకు, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ నేతృత్వంలోని ఊ-ఈయా బృందం, కుల్సుంపురా స్థానిక పోలీసులు మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ (ఈూా) కలిసి జియాగూడలోని ఎస్.బి.ఏ (ూఃం) గార్డెన్ ఎదురుగా ఉన్న ఇంటి నంబర్ 13-4-582/ం/ః/30 ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సదరు తయారీ కేంద్రం ఎటువంటి ఈూాంఎ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ లేదా ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడు అబ్దుల్ రషీద్ (73 ఏళ్లు) అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో, కుళ్ళిపోయిన గుడ్లు మరియు పదేపదే మరిగించిన నూనెను ఉపయోగిస్తూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా సమోసాలను తయారు చేస్తున్నట్లు తేలింది.

## రంజాన్ పర్వదినం సందర్భంగా

# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ**



**జగిత్యాల** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లావ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వం నింపాలని ఆకాంక్షించారు.

# బీఎండబ్ల్యూ కారులో మంటలు



**సికింద్రాబాద్** జింఖానా గ్రౌండ్ వద్ద నిలిపి ఉన్న బీఎండబ్ల్యూ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఎగసి పడటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం అందించారు. ఘటనలో కారు ఇంజన్ భాగం పూర్తిగా దగ్ధమైంది . అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపు చేసారు. ఈ ఘటనలో కారులో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది.

## ముస్లీం సోదరులకు

# తలసాని రంజాన్ శుభాకాంక్షలు



**సికింద్రాబాద్** ముస్లీం సోదరులకు మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సనత్ నగర్ వెల్ఫేర్ గ్రౌండ్ లో ముస్లీంల సామూహిక ప్రార్థనలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా ముస్లీం సోదర సోదరీమణులు హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమల భక్తులతో మాట్లాడిన

# సీఎం చంద్రబాబు

**తిరుమల** శ్రీవారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల వీధుల్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. కాన్వాయ్ దిగి కొద్దిసేపు కాలినడకన తిరుగుతూ భక్తుల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

లడ్డూ ప్రసాదం నాణ్యత ఎలా ఉందని భక్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదం నాణ్యత చాలా బాగుందని ముఖ్యమంత్రికి భక్తులు చెప్పారు. దర్శనం వేగంగా జరిగేలా చూడాలని సీఎంను కోరారు. త్వరలో ఏఐ టెక్నాలజీ తో శ్రీవారి దర్శనం త్వరిత గతిన టిటిడి జరిగేలా చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి వివరించారు. భక్తుల సౌకర్యం కోసమే టిటిడి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

## తిరుమలలో ఘనంగా నారా దేవాన్ష్ జన్మదిన వేడుక

**తిరుమల:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి మనవడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదిన వేడుక తిరుమలలో ఘనంగా జరిగింది. నారా దేవాన్ష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబం శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. సీఎం చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, కుమారుడు నారా దేవాన్ష్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు, టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద క్యూ కాంప్లెక్స్ లో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. అన్నప్రసాద వితరణ కోసం ఒక్కరోజు వ్యయం అయ్యే మొత్తం రూ.44 లక్షలను శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు నారా కుటుంబం విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, నారా దేవాన్ష్ భక్తులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం అందరూ కలిసి స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్రతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చేసిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల,** పిడుగురాళ్ల పట్టణం లోని యరపతినేని నగర్ లోని ఈద్ గా లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముస్లిం సోదరులతో కలిసి ఆనందోత్సవాలతో ఈదుల్ ఫితర్ నమాజ్ చదివి రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ నమాజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, అస్సలాముఅలైకుమ్ ఆప్ సబ్ కు బహుత్ బహుత్ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ "పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంతో నియమనిష్టలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు తీసుకుని ఉపవాసాలు ఉండి ఉపవాస దీక్షలు ముగించి, ఈదుల్ ఫితర్ నమాజు చదువుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని, అన్ని వృత్తులకు సంబంధించిన వారు చేతినిండా పని ఉండి అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆ "అల్లాహ్" ని వేడుకుంటూ, నేను ముస్లిం కుటుంబంలో పుట్టకపోయినా ముస్లిం సోదర సోదరీమణులకు సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు ఆనందపడుతున్నాను అన్నారు. ఆ అల్లా దయవల్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాకు చెందిన శాసనసభ్యులకు ర్యాంకులు ఇస్తూ మొదటి ర్యాంకు నాకు వచ్చినందుకు, నియోజకవర్గంలో నాకు మద్దతు తెలుపుతున్న సామాజిక వర్గాల్లో ముస్లిం సోదరులు 70 శాతం నాకు మద్దతునిస్తున్నారని తెలపడం ఎంతో సంతోషం ఇచ్చిందని ముందు ముందు ముస్లిం సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఆ అల్లా దయవలన ముందు ముందు 90 శాతం ముస్లిం సోదర సోదరీమణులు నాకు మద్దతు తెలపాలని అల్లాను వేడుకుంటున్నాను. గత పాలకులు ఈద్గాలో ముస్లిం సోదరులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి పార్టీల వంకతో ఇక్కడ ఎటువంటి ఏర్పాటు చేయకపోయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు ఈద్గాలలో మనమే ఏర్పాట్లు చేశాం అని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో ముస్లింల చిరకాల కోరిక అయినటువంటి హజ్ యాత్రకు నేను కూడా పాలు పంచుకోవాలనే ఉద్దేశ్యంతో భారతదేశంలోని ఏ ఎమ్మెల్యే చేయనంతగా హజ్ కు వెళ్లే సోదర సోదరీమణులకు తలా రూ.లక్ష రూపాయలు ఇచ్చి సుమారు 50 మందిని మక్కా యాత్రకు పంపించి ఆ పుణ్యంలో పాలుపంచుకున్నాను అని అన్నారు. మన గురజాల నియోజకవర్గంలో మనం పెట్టిన తర్వాతే మొన్న 2024 ఎన్నికల్లో కూటమి ఎజెండాలో ప్రకటించి హజ్ యాత్రకు లక్ష రూపాయలు ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉంది. ఇకనుండి హజ్ కు వెళ్లే ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు, గురజాల నియోజవర్గ ముస్లిం సోదరులకు నా తరఫున లక్ష రూపాయలు ఇచ్చి పంపించడం జరుగుతుంది. పార్టీలకతీతంగా ముస్లిం సోదరుల్లో ఒకడిగా ఉంటూ మీకు సేవ చేసుకుంటానని, మీరు కూడా మీలో ఒకడిగా నన్ను ఆదరించాలని" ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ మహమ్మద్ మౌలానా నమాజ్ చదివించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, పల్నాడు జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, పట్టణ ఉపాధ్యక్షులు షేక్ ముజీబ్, కార్ షైదా, షేక్ టిడిపి బాషా, ఫరీద్ మేస్త్రి, షేక్ ఖాదర్ వలీ, సయ్యద్ ఇర్షాద్, డాక్టర్ వలీ, డాక్టర్ సర్దార్, వాచర్ బుడే, అబ్దుల్ గనీ, షేక్ రజాక్ సోఫి, మోమిన్ గని, ఇమ్రాన్, పఠాన్ ఖాసిం, కొట్టు భాష, ముస్తఫా, నాగూరు, షేక్ జిలాని, షేక్ జమాల్, షేక్ ఇంతియాజ్, షఫీలతో పాటు పిడుగురాళ్ల మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు గారు, పట్టణ పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తురక వీరస్వామి, పాండురంగ శ్రీను, మరియు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కూడా పాల్గొని ముస్లిం సోదరులతో పాటు ఈద్ నమాజ్ ఆచరించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ముస్లిం సోదరులు అందరూ ఆనందోత్సాహాలతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని ముఖ్యఅతిథిగా విచ్చేసిన యరపతినేని శ్రీనివాసరావు ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# డొల్ల బడ్జెట్ ...గోల్ మాల్ బడ్జెట్.

**అంకెల గారడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం.**

**3లక్షల కోట్ల అప్పుచేసి మూడు అంటే మూడు పథకాలు పూర్తిచేయలేని దుస్థితి రేవంత్ రెడ్డిది.**

**తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్.**

**సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



**వనపర్తి** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్ల అన్ని మోసమేనని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపురితంగా మోసం చేసే బడ్జెట్ నేను చూడలేదని దుయ్యబట్టారు. న్నికల డిక్లరేషన్లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం నిలుపుకోకుండా మహిళలను,వృద్ధులను, దివ్యాంగులను,విద్యార్థినులను,రైతులను,కార్మికులను,ఉపాధి కూలీలను,హరిజన,గిరిజన,బడుగు బలహీన,మైనార్టీ వర్గాలను మోసం చేసి చరిత్రలోకి ఎక్కిందని గౌరవ నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,గంధం.పరంజ్యోతి,గోపాల్ పేట మండల అధ్యక్షులు బాలరాజు, పెబ్బేరు మండలం అధ్యక్షులు వనం.రాములు,కర్రెస్వామి,నాయకులు ధర్మా నాయక్,దేవర్ల.నరసింహ,నాగన్న యాదవ్,నారాయణ నాయక్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,వడ్డే. రమేష్ మంద.రాము,శంకర్ తదితరులు ఉన్నారు.

# రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

## ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ సజ్జనార్



**హైదరాబాద్** ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ప్రార్థనల అనంతరం ఆయన చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో, ప్రశాంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసమంతా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల షాపింగ్ అవసరాలకు, ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశామని, అందరి సహకారంతో వేడుకలు విజయవంతంగా సాగాయని వివరించారు. పండుగ ఏర్పాట్లలో సహకరించిన మత పెద్దలకు, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తఫ్సీర్ ఇక్బాల్, (అడిషనల్ సిపి - సౌత్ రేంజ్), .డి.జోయల్ డెవిస్ జాయింట్ సిపి ట్రాఫిక్, ఎన్. స్వేతా, (జాయింట్ సిపి - నార్త్ రేంజ్), .ఆర్.వెంకటేశ్వర్లు డిసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, ఎస్. శ్రీనివాస్, (డిసిపి - రాజేంద్ర నగర్ జోన్), అవినాశ్ కుమార్ డిసిపి ట్రాఫిక్ తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**హోళగుంద** మండల అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి కోట వీధి శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలోనందు శనివారం దేవునికి ప్రత్యేక పూజలు జలాభిషేకం పంచామృత అభిషేకం బిల్వార్చన ఆకు పూజ పూలమాలతో పెద్ద ఎత్తున అలంకారాలు చేసి దేవునికి నైవిద్యం అర్పించి వచ్చిన భక్తులకుతీర్థప్రసాదం అందించారు అలాగే అన్ని గ్రామంలో ప్రత్యేక శ్రీ ఆంజనేయ స్వామి పూజలు జరిగాయి.

## రేణిగుంటలో రంజాన్ సంబరాలు భక్తిశ్రద్ధలతో

# ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు

**రేణిగుంట** తిరుపతి జిల్లా రేణిగుంటరేణిగుంటలో మిన్నంటిన రంజాన్ సంబరాలు భక్తి శ్రద్దలతో ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు రంజాన్ ప్రార్థనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న రేణిగుంట పట్టణం భారీగా ఏర్పాటు చేసిన ఈద్గా మైదానానికి మొత్తం ఐదు మసీదుల నుండి వచ్చి ప్రార్థనలు చేశారు.పోటెత్తిన ముస్లింలు అల్లాహ్ ను స్మరిస్తూ సామూహిక నమాజ్ నిర్వహించిన వేలాదిమంది భక్తులు లోక కళ్యాణం కోసం దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుసుకున్న సోదరులుమతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పండుగ వేడుకలుఈద్గా వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగాకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు మత పెద్దలు ఆశర్ఫ్ మత పెద్దలు మాత గురువులు హాపీ సాహెబ్ ఖలీల్ ,అబ్దుల్లా, మైనారిటీ నాయకులు జీకే మునీర్ రఫీ షఫీ ఆలీ జుబేరా యాత్ శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు అఫ్రోజ్ మున్నా గౌసి జాఫర్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకోమని తల్లి మందలింపు

**- ఆత్మహత్యకు పాల్పడిన బాలుడు**

**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పూసల తండాలో పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్న రామదాసు, స్వప్న దంపతుల కుమారుడు పవన్(10), ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాఠశాలకు వెళ్లి చదువుకోమని తల్లి మందలించడంతో, ఈ నెల 11వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రోజులుగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.

# ఆపేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**సిద్దిపేట** బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట నియోజకవర్గానికి మంజూరు చేసిన రూ.1,070 కోట్ల అభివృద్ధి పనులను రేవంత్ రెడ్డి వచ్చాక రద్దు చేశాడని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మీ సిద్దిపేట వెటర్నరీ కాలేజీను కొండగల్ ఎత్తుకపోయినా, మీ అభివృద్ధి పనులను ఆపేసిన అని చెప్పేందుకు సిద్దిపేటకు వస్తున్నావా రేవంత్ రెడ్డి? రద్దు చేసిన రూ.1,070 కోట్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## గుడిమల్లం ఆలయ కుంభాభిషేకానికి ముమ్మర ఏర్పాట్లు..?

**వచ్చే ఏప్రిల్ నాటికి పరశురామేశ్వరాలయ పునరుద్ధరణ పనులు పూర్తి..**

**ఈవో రామచంద్రారెడ్డి...**



**రేణిగుంట** భారతదేశంలోనే అత్యంత పురాతనమైన శివాలయంగా ప్రసిద్ధి గాంచిన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలోని ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం పునఃవైభవానికి సిద్ధమవుతోంది. ఆలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కుంభాభిషేకం కోసం గర్భాలయం మరియు రాజగోపురానికి మరమ్మతు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి వెల్లడించారు. చాలా ఏళ్ల తర్వాత నిర్వహించే ఈ కుంభాభిషేకం కోసం దేవాలయ రాజగోపురం పైభాగం మరియు ఇతర నిర్మాణాలు దెబ్బతినడంతో కేంద్ర పురావస్తు శాఖ మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ సంయుక్తంగా ఈ పునరుద్ధరణ పనులను చేపట్టాయి. గత మూడు నెలలుగా పక్కా ప్రణాళికతో ఈ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.?కేంద్ర పురావస్తు శాఖ వారు నిర్దేశించిన గడువులోపు గర్భాలయ గోపురం పనులను పూర్తి చేస్తారు. గర్భాలయంపై పనులు ప్రారంభించే సమయంలో ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం బాలాలయం ఏర్పాటు చేసి స్వామివారిని ఆవాహన చేయడం జరుగుతుంది. ఈ పనుల నాణ్యతను పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి పురావస్తు శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే పలుమార్లు ఆలయాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించారు. వచ్చే ఏప్రిల్ 15, 16 తేదీల నాటికి రాజగోపురం పనులన్నీ పూర్తి చేసి అప్పగిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ నెల 19వ తేదీ లోపు రాజగోపురానికి సంబంధించిన ప్రధాన మరమ్మతులు పూర్తయితే కుంభాభిషేకం నిర్వహించుకోవడానికి మార్గం సుగమం అవుతుందని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రధాన పనులు పూర్తయిన తర్వాత మిగిలిన చిన్నపాటి పనులను తదుపరి నలభై రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు పురావస్తు శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారి ఆడిందే ఆట పాడిందే పాట

**-మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**
**-అధికారుల కనుసన్నాల్లో సెల్లార్ కమర్షియల్ బహుళ అంతస్తుల భవనాలు**
**-మున్సిపల్ కార్యాలయం అక్రమార్కుల అడ్డగా మారిందనే విమర్శలు**
**-ఫిర్యాదులు చేసినా.. ఫికర్ లేదంటున్న అధికారులు**
**-జవహర్ నగర్ అభివృద్ధి కోసం అన్ని విధాల అనుమతులు ఇవ్వాలి**
**-రోడ్లను ఆక్రమిస్తూ భవన నిర్మాణాలు మామూళ్ల మత్తులో అధికారులు**
**-అధికారుల ఆస్తులపై ఏసీబీ అధికారులు సోదరులు నిర్వహించాలి**






జవహర్ నగర్ (ప్రశ్న న్యూస్) మున్సిపల్ నిబంధనలను మూసిలో కలిపి వందలాది బహుళ అంతస్తులు సెల్లార్లతో కూడిన కమర్షియల్ భవన నిర్మాణాలను ప్రోత్సాహిస్తూ విధి నిర్వహణలో టౌన్ ప్లానింగ్ అధికార యంత్రం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జవహార్ నగర్ ప్రాంతం నగర పాలక ప్రాంతంగా ఆవిర్భవించిన నాటి నుండి నేడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో విలీనమైనప్పటి వరకు గృహ నిర్మాణాల రద్దు నిబంధనతో గత ఆరు సంవత్సరాల వ్యవధిలో ధనార్జనే లక్ష్యంగా ప్రధాన రహదారి పక్కన కోట్ల విలువ చేసే స్థలాల్లో సెల్లార్లతో కూడిన కమర్షియల్ బహుళ అంతస్తుల భారీ భవన నిర్మాణాలతో పాటు భారీ వాహనాలు బస్తీల్లోకి రావడానికి ఆటంకం కలిగించే విధంగా రోడ్లను ఆక్రమిస్తు నిర్మిస్తున్న భవన నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా గాఢ నిద్రలో మునిగితేలుతు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటీ.? ప్రభుత్వం ఇచ్చే జీతాలకన్నా అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో నిర్మించే భవన నిర్మాణదారులు ముట్టజెప్పే అక్రమ సంపాదనకు అధికారులు ఆసక్తి చూపుతున్నారా.? లేక విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారా.? లేక చట్టం ఎవరికి చుట్టం కాదు అనే విషయాన్ని మరిచి అధికారులం అనే అహంతో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నా రా.? అనే విమర్శలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి ఏలాంటి విమర్శలకు తావు ఇవ్వకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఉంటే గృహ నిర్మాణాల అనుమతుల రద్దు నిబంధనను ఉల్లంఘించి జవహర్ నగర్ ప్రాంతంలో వందలాదిగా అక్రమ మార్గంలో భవన నిర్మాణాల తతంగం ఎలా కొనసాగుతోంది వందలాదిగా నిర్మాణం అవుతున్న ఈ భవన నిర్మాణాల తతంగం అధికారుల కనుసన్నాల్లోనే జరుగుతోంది. అధికారులు అక్రమాలకు పాల్పడుతూ విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అనడానికి పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఈ భవన నిర్మాణాలు నిలువెత్తు నిదర్శనాలు కాదా.? అని స్థానికులు నిలదీస్తున్నారు.

## బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న అధికారులను విధుల నుండి తొలగించాలి

రాష్ట్ర అభివృద్ధి ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న ఈ సమయంలో మున్సిపల్ నిబంధనలకు నీళ్లు వదులుతూ బహుళ అంతస్తుల







భవన నిర్మాణాలు కమర్షియల్ భవన నిర్మాణాలు భారీ వాహనాలకు ఆటంకం కలిగించే విధంగా రోడ్లను ఆక్రమిస్తూ నిర్మించే భవన నిర్మాణాలను అరికట్టేందుకు ఏ మాత్రం సుముకథ చూపకుండా అంతా నా ఇష్టం అన్నట్లుగా మున్సిపల్ నిబంధనలను విస్మరిస్తూ జవహార్ నగర్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు గృహ నిర్మాణాలకు అనుమతులు లేని జవహర్ నగర్ ప్రాంతంలో వందలాదిగా భవన నిర్మాణాలు అధికారుల అండదండలు లేకుండానే వెలుస్తున్నాయా అనే నిలదీతలు అధికమవుతున్నాయి ఇప్పటికైనా గత ఆరు సంవత్సరాల నుండి నిర్మాణం అవుతున్న అనుమతులు లేని భవన నిర్మాణాలు రోడ్లను ఆక్రమిస్తూ జవహర్ నగర్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ నిర్మిస్తున్న భవన నిర్మాణాల దార్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ జవహర్ నగర్ అభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు కారణమైన టౌన్ ప్లానింగ్ అధికారి వ్యవహార శైలిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దర్యాప్తు జరిపించి విధి నిర్వహణలో అక్రమాలకు తావిస్తూ బాధ్యత రహితంగా వ్యవహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలిన యెడల టౌన్ ప్లానింగ్ అధికారి పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గృహ నిర్మాణాల అనుమతుల రద్దు స్థానికులకు శాపమై, అధికారులకు వరమైందా.?

గృహ నిర్మాణాలకు అనుమతులు లేకపోవడంతో గత 35, 40, సంవత్సరాల క్రితం నిర్మించుకున్న పాత గృహ నిర్మాణాలు శిధిలావస్థకు చేరుకోవడంతో ఇల్లు కూలిపోతే కుటుంబ సభ్యులందరూ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందనే భయంతో కొందరు పిల్లాపాపలతో కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగి గృహ విస్తీర్ణం సరిపోక మరికొందరు తప్పనిసరి పరిస్థితుల్లో బాధిత ప్రజలు నూతన గృహ నిర్మాణాలు చేసుకుంటున్న సమయంలో అధికారులు దొడ్డిదారిన దోపిడికి పాల్పడేందుకు గృహ నిర్మాణాల అనుమతుల రద్దు నిబంధనే సరైన సదావకాశంగా భావించి గృహ నిర్మాణాలకు అనుమతులు లేవంటూ కాళ్లు వేళ్ళు మొక్కినా దయ కనిగ్రహం చూపకుండా జెసిబి లతో కూల్చివేతలకు పాల్పడి నిర్మాణదారులను భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తదుపరి కొందరు కార్పొరేటర్లను మధ్యవర్తిత్వం వహించే దళారీలుగా ఎంచుకొని తెరచాటుగా గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు మొదటి అంతస్తు నిర్మాణానికి యాభై వేల రూపాయలు రెండవ అంతస్తు నిర్మాణానికి యభై వేల రూపాయలు ఇలా ఎన్ని అంతస్తుల భవన నిర్మాణాలు చేసుకుంటే అన్ని యాభై వేల రూపాయలతో పాటు సెల్లార్లు రెండవ అంతస్తులను

మించి మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేసినందుకుగాను అధిక మొత్తంలో లంచం చెల్లించే విధంగా లోపాయికార ఒప్పందాలు చేసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు కోట్లు దండుకుంటున్నారనే పుకార్లు షికారు చేస్తున్నాయి నేడు వందల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకుండా ఫిర్యాదులను పట్టించుకోకుండా అధికారులు చేతులు ముడుచుకొని చోద్యం వహిస్తూ విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడడానికి ప్రధాన కారణం లంచాల, మహత్యమేనని స్థానికులు మండిపడుతున్నారు.

## అధికారుల గూడుపుఠాణి వ్యవహారం నెగ్గు తేల్చి, అక్రమ ఆస్తులను జప్తు చేయాలి

మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణదారులు రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణాలు చేస్తున్న భవన నిర్మాణదారులు సెల్లార్లు కమర్షియల్ బహులాంతస్తుల భవన నిర్మాణ దారుల వద్ద తెరచాటుగా లోపాయి కార ఒప్పందాలు కుదుర్చుకొని పెద్ద ఎత్తున లంచాలు గుంజుతూ దొడ్డి దారిన దోపిడీకి పాల్పడుతూ విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే స్థానికుల ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నేడు జవహర్ నగర్ ప్రాంతంలో పుట్టగొడుగుల్లా వందల కొలదిగా అనుమతులు లేకుండా వెలుస్తున్న అక్రమ భవన నిర్మాణాల పై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి అధికారులు అక్రమాలకు పాల్పడినట్లు తేలిన ఎడల అవినీతి నిరోధక శాఖ అధికారులు అక్రమ మార్గంలో సంపాదించిన ఆస్తులను జప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవిస్తున్నారు.

## గృహ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలి

జవహర్ నగర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన ఈ సమయంలోనైనా గృహ నిర్మాణాలకు అన్ని విధాలుగా అనుమతులు ఇచ్చే అవకాశాన్ని కల్పించి జవహర్ నగర్ ప్రాంత అభివృద్ధికి చేయూతనిస్తూ మున్సిపాలిటీకి ఆదాయం సమకూరేల కృషి చేయాలని జవహర్ నగర్ స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. గృహ నిర్మాణాల అనుమతుల రద్దు కారణంగా ఎందరో దళారీలు మధ్యవర్తిత్వం పేరుతో దోపిడికి పాల్పడడం వల్ల మున్సిపాలిటీ ఆదాయానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లడంతోపాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జవహర్ నగర్ ప్రజల అభ్యర్థనను అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే గృహ నిర్మాణాల అనుమతులతో పాటు అన్ని విధాల అనుమతులు లభించే సదవకాశాన్ని కల్పించి జవహర్ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

---

# పెద్దమండెం పట్టణంలో మిన్నంటిన రంజాన్ సంబరాలు

**- భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు...**

**పెద్దమండెం** క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను పెద్దమండెం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం, ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాహ్‌ను స్మరిస్తూ ఈద్గా మైదానానికి భారీగా చేరుకున్నారు. ఆధ్యాత్మిక శోభతో మురిసిన ఈద్గా?పెద్దమండెం పట్టణంలోని ఈద్గా మైదానం ముస్లిం భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే నూతన వస్త్రాలు ధరించిన అబాలగోపాలం ఈద్గాకు చేరుకోవడంతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అల్లాహ్ అక్బర్ అంటూ భగవంతుని నామస్మరణతో పరిసర ప్రాంతాలన్నీ మారుమోగాయి. లోక కల్యాణం కోసం ప్రత్యేక దువా వేలాదిమంది భక్తులు ఒకే చోట చేరి సామూహిక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఖురాన్ సందేశాన్ని పఠించారు. అనంతరం ముస్లిం సోదరులు లోక కల్యాణం కోసం, దేశం సుభిక్షంగా ఉండాలని, మత సామరస్యానికి ప్రతీకప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' తెలుపుకుంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కులమతాలకు అతీతంగా నిర్వహించిన ఈ వేడుకలు మత సామరస్యానికి అద్దం పట్టాయి. రేణిగుంట పట్టణంలో కూడా ఇదే తరహాలో భక్తి భావం వెల్లివిరిసింది. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు?భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈద్గా వద్ద పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహించింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ఎండ తీవ్రత దృష్ట్యా స్వచ్ఛంద సంస్థలు ముందస్తు ఏర్పాట్లు చేశాయి. శాంతియుత వాతావరణంలో పండుగ జరగడంతో ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.



---

## రాష్ట్ర వార్షిక బడ్జెట్లోబహ్మాణులకు

# ప్రభుత్వం తీరని అన్యాయం

**- బ్రహ్మణ పరిషత్ కు తక్షణమే ఐదువేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలి**

**- గోబల్ బ్రహ్మణ్స వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**



**హైదరాబాద్** రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్లోబహ్మాణులకు ప్రభుత్వంతీరని అన్యాయం చేసిందని గోబల్ బ్రహ్మణ్స వెల్ఫేర్ అసోసియేషన్ గిరిప్రసాద్ శర్మ, రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యం ఆరోపించారు. శనివారం హైదర్ గూడలోని ఎన్ఎస్-ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మణ పరిషత్ కు తక్షణమే ఐదువేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, గతంలో ఉన్న బకాయిలను వెంటనే లబ్దిదారుల ఖాతాలోకి జమా చేయాలని వారు డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వం బ్రహ్మణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసినప్పటికీ ఒక ఐఏఎస్ ను నియమించలేదని వెంటనే ఐఏఎస్ అధికారిణి నియమించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అధికారిగా కొనసాగిన శైలజ రామయ్య తమ కార్పొరేషన్ సంబందించిన ఒక ప్రకటనను ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసిన ఏ ఒక్క పథకంకు సైతం నిధులు ఇవ్వలేదని వారు మండిపడ్డారు బ్రహ్మణ సామాజిక వర్గంకు చెందిన మంత్రి ఉన్నప్పటికీ ఆయన పూజలు, పునస్కారాలు, సన్మాలు చేసుకోవడానికే పనికి వస్తున్నారనే తప్ప బ్రహ్మణులకు చేసింది ఏమిలేదని ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల బ్రహ్మణ కుటుంబాలు ఉన్నాయని పూజలు, పంచాగలతోనే కాలం వెల్లదీస్తు, ఇతర వర్గాలతో పోటీ పడాలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి బ్రహ్మణులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు బ్రహ్మణ కార్పొరేషన్ పేరు ప్రభుత్వానికి నచ్చకపోతే సోనియాగాంధీ బ్రహ్మణ కార్పొరేషన్ పెట్టుకున్న తమకు అభ్యంతరం లేదన్నారు. తమకు ప్రభుత్వంపై తమకు ఏలాంటి ద్వేషం లేదని తమను కాగితాలకే పరిమితంచేయకుండా చూడాలన్నారు. లేని యెడల బ్రహ్మణుల శాపాలకు గురికాకతప్పదని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో అసోసియేష్ ప్రతినిధులు పురుషోత్తంరావు, కోటేశ్వరరావు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసికిళ్ల పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**- శివశక్తి ఆధ్వర్యంలో 20 ట్రై సైకిల్ పంపిణీ**



వినుకొండ (ప్రశ్న న్యూస్)దివ్యాంగులకు చేయూతగా ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని 20 మంది దివ్యాంగులకు శివ శక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన బ్యాటరీ ట్రై సైకిల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని జీవీ పేర్కొన్నారు. “దివ్యాంగ శక్తి” పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా సుమారు 12.76 లక్షల మంది దివ్యాంగులు వారి సహాయకులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 207 కోట్ల సబ్సిడీ భారం భరిస్తోందని జీవీ తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రూ. 3,000గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచినట్లు గుర్తు చేశారు. దివ్యాంగులకు భరోసా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. రూ. 40 వేల విలువ చేసే బ్యాటరీ ట్రైసికిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. శివశక్తి ఫౌండేషన్ దివ్యాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఫౌండేషన్ నుండి పంపిణీ చేసిన బ్యాటరీ ట్రై సైకిల్ ను జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే ఈ ట్రైసికిళ్లు సుమారు 40 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలవని వివరించారు. కార్యక్రమంలో జిడిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా సంక్షేమ బడ్జెట్

**తెలంగాణ గంగపుత్ర సంఘం**

**రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ గంగపుత్ర సంఘం వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాష్ట ప్రజల సంక్షేమ అభ్యున్నతి కోసం కొత్తగా 9 పథకాలను ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం చేయూత తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నన భోజనం నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం ఉద్యోగుల ప్రమాద బీమా పథకం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం ఎటిసి ట్రేనీలకు స్కాలర్షిప్ పథకాలను ప్రకటిస్తూ పథకాలకు అవసరమైన నిధులను కూడా బడ్జెట్ లో పొందుపరచడం పై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి మండలికి తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి కృతజ్ఞతభివందనాలు తెలిపారు.

# ఆనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని స్మశాన వాటికలో వదిలి వెళ్ళిన కుటుంబ సభ్యులు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తిని బతికి ఉండగానే కుటుంబం శ్మశానవాటికలో వదిలి వెళ్లిన ఘటన జగిత్యాలలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పట్టణంలోని మంచినీళ్లబావి ప్రాంతానికి చెందిన ఎంబ్రికాయల శ్రీధర్(49)కు భార్య సునీత, ఇద్దరు కూతుళ్లున్నారు. ఉపాధి కోసం అయిదేళ్ల కిందట సౌదీ అరేబియా వెళ్లిన శ్రీధర్ ఓ కంపెనీలో పని చేసేవారు. వేతనం ఎక్కువే ఉన్నా జల్సాలకు అలవాటు పడి కుటుంబ సభ్యులను పట్టించుకోవడం మానేశారు. ఇక్కడ సునీత కూలీ పని చేస్తూ పిల్లలను పోషించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన శ్రీధర్ ను కంపెనీ స్వదేశానికి పంపింది. ఇంటికి వచ్చాక ఆయనకు కుటుంబ సభ్యులు స్థానికంగా వైద్యం అందించారు. మూత్రపిండాలు దెబ్బతిని తీవ్ర అనారోగ్యానికి గురైన శ్రీధరన్ను కుటుంబసభ్యులు గురువారం రాత్రి పట్టణంలోని చింతకుంట శ్మశానవాటికలో వదిలివెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం అటువైపుగా వెళ్లిన వారు గమనించి 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి అంబులెన్స్లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. సోదరుడు, భార్య తనను పట్టించుకోవడం లేదని శ్రీధర్ చెబుతున్నారు. కాగా శ్రీధర్ భార్యాపిల్లల పోషణను పట్టించుకోవడం లేదని, దీంతో వారు గాంధీనగర్లోని సునీత పుట్టింటికి వెళ్లారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం శ్రీధర్కు జిల్లా ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# గంగా జమూన తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక

**మాజీ కోఆప్షన్ మెంబెర్ మొహమ్మద్ బషీర్ ఖురైషి**

**రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది**





అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్ )రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం కృష్ణారెడ్డి పేట్ ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో బషీర్ ఖురైషి పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రార్థనలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది తరలివచ్చి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బషీర్ అహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి’ బషీర్ ఖురేషి చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

**ముస్లింలకు ఐలాపూర్ మాణిక్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు..**

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉపవాస దీక్ష ఆచరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం సాయంత్రం నమాజ్ ఆచరించుకోవడానికి వెసులుబాటు కల్పించిందని అన్నారు. మసీదులు, ఈద్గాల అభివృద్ధికి, మరమ్మతులకు కెసిఆర్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు దుస్తుల పంపిణీలతోపాటు ఇఫ్తార్ విందులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. వారితోపాటు మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ ఫహీం,, ఖమర్ అంజద్, మోయిన్, షేక్ సలీం, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో భక్తురాలికి ప్రమాదం

**బస్సు ఎక్కే సమయంలో డ్రైవర్ ముందుకు బస్సును తీసుకెళ్లిన వైనం**

**కాలుజారి కింద పడడంతో బస్సు చక్రాల కింద విరిగిన కాలు**

**దేవస్థానం బాధ్యత వహించి భక్తురాలు కాలు చికిత్సకు వైద్య ఖర్చులు భరించాలని భక్తుల విన్నపం**

**యాదగిరిగుట్టలో అధికారుల నిర్లక్ష్యంతో బస్సు లో నుండి పడుతున్న భక్తులు**

**భక్తుల రక్షణను నిర్లక్ష్యం వహిస్తున్న యాదగిరిగుట్ట దేవస్థాన అధికారులు, సిబ్బంది**

**భక్తుల కు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైన సూపరిండెంట్, ఈవో**

**కొండపై బస్సు డ్రైవర్ల అతి ఉత్సాహంతో అప్పుడప్పుడు జరుగుతున్న ప్రమాదాలు**

**భక్తులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైన వైసీడీప**





యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో భక్తురాలి కాలు విరిగిన సంఘటన యాదగిరిగుట్ట కొండపై చోటుచేసుకుంది. కొండపై భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన అధికారులు అన్న విమర్శలు ఉన్న నేపథ్యంలో ఇప్పుడు బస్సు డ్రైవర్ల బాధ్యతారాహిత్యం భక్తులకు శాపంగా మారింది. బస్సు డ్రైవర్లకు కనీస ఓపిక లేకపోవడంతో భక్తులు ఎక్కుతుండగానే బస్సును తీసుకువెళ్లడంతో గతంలో కూడా చాలామంది భక్తులు కింద పడిపోయిన సంఘటనలు కోకోలలు అయిన అధికారులలో మాత్రం కనీస చలనం లేకపోవడంతో భక్తులకు శాపంగా మారింది. డ్రైవింగ్ లో నిర్లక్ష్యం వహిస్తున్న డ్రైవర్ల ను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని భక్తులకు బస్సులతో రక్షణ లేకుండా పోతుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ భక్తురాలు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి వచ్చి తిరుగు ప్రయాణం అవుతున్న భక్తురాలికి డ్రైవర్ నిర్లక్ష్యంతో కాలు విరిగింది. నార్సింగ్‌కు చెందిన అనిత (25) శుక్రవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరి దేవాలయానికి వచ్చింది. శనివారం ఉదయం శ్రీస్వామి వారిని దర్శనం చేసుకొని తిరిగు ప్రయాణంలో భాగంగా కొండపైన బస్టాండ్‌లో బస్సు ఎక్కడానికి వెళ్తుండగా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ముందుకు కదిలింది. దీంతో వెనుక టైర్ కింద భక్తురాలు కాలు పడటంతో తీవ్ర గాయంతో పాటు కాలు విరిగిందని భక్తురాలు బోరున విలపించింది. అక్కడ ఉన్న ఇతర భక్తులు బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు భక్తురాలని భువనగిరి జిల్లా కేంద్రం ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో భక్తురాలి కాలు విరిగిన నేపథ్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం బాధ్యత వహించి భక్తురాలికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని వైద్యం ఖర్చులు యాదగిరిగుట్ట దేవస్థానం భరించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయ నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే భక్తురాలికి ప్రమాదం జరిగిందని కాబట్టి గుట్ట అధికారులు పూర్తి బాధ్యత వహించి కాలు విరిగిన భక్తురాలికే కార్పొరేట్ వైద్యం దేవస్థానం ఖర్చులతో చేయించాలని స్థానికులు సైతం కోరుతున్నారు.

# రాష్ట్ర ప్రజలను అడుగడుగునా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**హైదరాబాద్** కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ, అవినీతికి పాల్పడుతూ, హిందూ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ విమర్శించారు. శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ, అవినీతి మరియు నిర్వీర్యమైన పాలనతో తెలంగాణను సంక్షోభంలోకి నెట్టింది. ప్రజా సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక ప్రజల ముందే నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సారథ్యంలో అసెంబ్లీ ముట్టడి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యత వహించేలా చేస్తామన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, నిరుపేదలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యలతో మార్చి 23న జరిగే అసెంబ్లీ ముట్టడిలో పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ సర్కారును నేరుగా ప్రశ్నించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలా ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తేనే మార్పు సాధ్యం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా ప్రజల పక్షాన పనిచేసేలా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఏ విషయంపై మాట్లాడినా ‘డబ్బులు లేవు’ అనే సమాధానమే వినిపిస్తోంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను ఈ దుస్థితికి తీసుకువచ్చాయిని దుయ్యబట్టారు. బడ్జెట్‌లోనైనా ప్రజలకు ఉపయోగపడే చర్యలు తీసుకుంటారని ఆశించినా, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తూ, ప్రజల హక్కుల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కాంగ్రెస్ ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ నాయకులను ప్రజల ముందే నిలబెట్టి నేరుగా ప్రశ్నిద్దాం. ప్రజా సమస్యలను నిజంగా పరిష్కరిస్తారా? లేక మాటలకే పరిమితమవుతారా? అనే విషయంలో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేద్దాం. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా తప్పించుకునే రాజకీయాలకు ఇక స్థానం లేదని తెలియజేయాలన్నారు. అలా చేయకపోతే, ప్రజలే వారిని ఎక్కడికక్కడ నిలదీసే పరిస్థితిని తీసుకురావాలి. హైదరాబాద్‌లోనే కాదు, తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లినా ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే అన్న పరిస్థితి తీసుకురావాలన్నారు. ఈ అసెంబ్లీ ముట్టడిలో తెలంగాణలోని నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలి, “ఉద్యోగాలు వస్తాయి” అనే ఆశతో ఎన్నాళ్లుగానో ఎదురుచూసి చివరకు నిరాశ చెందిన ప్రతి నిరుద్యోగి ముందుకు రావాలి. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందక కాలేజీలకు వెళ్లలేని దుస్థితిలో ఉన్న విద్యార్థులు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి. “ఎప్పటికైనా మాకు ఇల్లు వస్తుంది” అని ఆశపడి ఇప్పటికీ ఇల్లు అందని నిరుపేదలు కూడా తమ గళం వినిపించాలి. వృద్ధాప్యంలో పని చేయలేని పరిస్థితిలో ఉండి, ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ కోసం ఎదురుచూస్తూ మోసపోయామని భావిస్తున్న వృద్ధులు కూడా తమ ఆవేదనను ప్రజల్లో వినిపించాలి. అలాగే రైతు భరోసా అందక మోసపోయామని భావిస్తున్న ప్రతి రైతు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేసారు. మార్చి 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేరుగా ప్రశ్నించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. మనం రోడ్లపైకి రాకపోతే మార్పు సాధ్యం కాదు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు రోడ్లపైకి వచ్చి, వంటవార్పు చేస్తూ, నిరంతర పోరాటం చేసినందువల్లే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాం. ఇప్పుడు మళ్లీ అలాంటి పరిస్థితి నెలకొంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా బాధ్యత వహించేలా, ప్రజల మాట వినేలా చేయడానికి ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరు ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాషా , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## పల్లెటూరి ప్రేమకథగా

# 'బ్యాండ్ మేళం'..




టాలీవుడ్ ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ సమర్పణలో, సతీష్ జవ్వాజి దర్శకత్వంలో తెరకెక్కిన మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'బ్యాండ్ మేళం' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన ఈ చిత్రంలో సీనియర్ నటుడు సాయి కుమార్ కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ట్రైలర్ గమనిస్తే, ఇది ఒక పక్కా పల్లెటూరి నేపథ్య ప్రేమకథగా కనిపిస్తోంది. చిన్నప్పటి నుంచి బావ, మరదల్లా కలిసి పెరిగిన గిరి (హర్ష్ రోషన్), రాజి (శ్రీదేవి) మధ్య ఏర్పడిన అనుబంధం, ఆ తర్వాత చోటుచేసుకున్న అపార్థాలు, సంగీతం చుట్టూ తిరిగే కథాంశం ఆసక్తికరంగా ఉన్నాయి. వినోదం, ఎమోషన్స్ మరియు విజయ్ బుల్గానిన్ అందించిన మ్యూజిక్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

## పాతకాలపు ఆలోచనలు

# పక్కన పెట్టండి



కథకు ప్రాధాన్యతనిచ్చి, ఆ కథలో తన పాత్ర పరిధి ఎంత ఉన్నా.. నటించే జెన్యూన్ హీరోలు నేటికాలంలో లేరని నటి తాప్సీ అన్నారు. ఇటీవలే బాలీవుడ్‌లో హీరోల ఆధిపత్య ధోరణి, అభద్రతాభావంపై తాప్సీ హాట్ హాట్ కామెంట్లు చేశారు. ఇంకా మాట్లాడుతూ 'సినిమాలో తన పాత్ర కంటే హీరోయిన్ పాత్ర ఎక్కువగా ఉందంటే, చిన్నహీరోలు కూడా నటించడానికి వెనకడగు వేస్తున్నారు. కథ ఎంత గొప్పదైనా సరే.. హీరోయిన్ డామినేషన్‌ని మాత్రం వాళ్లు సహించలేరు. ఈ అభద్రతాభావం చాలామంది హీరోలకు ఉంది. తెరపై హీరోయిన్ హైలైట్ అయితే.. తన ఇమేజ్ దెబ్బతింటుందని వారి భావన. ఇలా అయితే.. మంచి కథలు ఎలా వస్తాయి?' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది తాప్సీ పన్ను. 'కేవలం తమ పాత్రలకు మాత్రమే ప్రాధాన్యత ఉండాలి, హీరోయిన్లు పాటలకు మాత్రమే పరిమితం కావాలనే పాతకాలపు ఆలోచనల నుంచి పరిశ్రమ బయటకు రావాలని, నిజాయితీగా కథను ప్రేమిం చే నటులు ఉంటే వైవిధ్యమైన సినిమాలు వస్తాయని తాప్సీ అభిప్రాయపడింది.

## గరివిడి

# లక్ష్మి స్వరాలు



ఉత్తరాంధ్ర జానపద కళాకారిణి గరివిడి లక్ష్మి జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ 'గరివిడి లక్ష్మి'. టైటిల్ రోల్‌ని ఆనంది పోషిస్తున్నది. గౌరీనాయుడు జమ్ము దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ దాదాపు పూర్తి కావచ్చింది. త్వరలోనే సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని, ముఖ్యంగా కొన్ని రోజులు క్రితం విడుదలైన ఇందులోని 'నలజీలకర్ర మొగ్గ..' సాంగ్‌కైతే, సోషల్ మీడియాలో స్పందన ఓ రేంజ్‌లో ఉన్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా ఇందులోని సెకండ్ సింగిల్‌కి సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ అందించారు. 'కోసింది కోయగూర..' అని సాగే ఈ పాటను ఈ నెల 24న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. స్టేజ్‌పై ఆడిపాడుతున్న గరివిడి లక్ష్మిగా ఆనందిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు.

## మణిరత్నం దర్శకత్వంలో

# క్రేజీ మూవీ



భారతీయ దిగ్గర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో విజయ్‌సేతుపతి, సాయిపల్లవి ప్రధానపాత్రధారులుగా ఓ చిత్రం తెరకెక్కనున్నదనే వార్త గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఇన్ని రోజులూ అనధికారికంగా వినిపించిన ఈ వార్త, ఇప్పుడు అధికారికంగా నిజమైంది. ఈ క్రేజీ కలయికలో సినిమా ఉందని మేకర్స్ శుక్రవారం ప్రకటన చేశారు. ఈ సినిమాను మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. దేశభక్తి, మాఫియా, ప్రేమ... ఇలా నేపథ్యమేదైనా దాన్ని మణిరత్నం తెరకెక్కించే తీరు విభిన్నంగా ఉంటుంది. మరి త్వరలో చిత్రీకరణ ప్రారంభించుకోనున్న ఈ సినిమా ఏ తరహా కథాంశంతో రూపొందనుందో తెలుసుకోవాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఏ.ఆర్.రెహమాన్ సంగీత దర్శకత్వంలో ఏ.సుభాస్కరన్ సమర్పణలో ఈ చిత్రం రూపొందనున్నది. ఈ సినిమా తాలూకు మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తారు.

# నాన్‌స్టాప్ ఎంటర్‌టైనర్



యువహీరో హవీష్ నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ'. కావ్య థాపర్ కథానాయిక. నక్కిన త్రినాథరావు దర్శకుడు. నిఖిల కోనేరు నిర్మాత. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఆద్యంతం వినోదాత్మకంగా, అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా 'నేను రెడీ' సిద్ధమవుతున్నదని చిత్రబృందం తెలిపింది. ప్రమోషన్స్ కూడా త్వరలోనే స్టార్ట్ చేయబోతున్నారు. బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, మురళీశర్మ, శ్రీలక్ష్మి, జిటివి గణేశ్, రోహిణి, హరితేజ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి.



## వరుస ఫ్లాప్స్ తర్వాత

# స్పీడ్ పెంచిన నితిన్

టాలీవుడ్ హీరో నితిన్ ప్రస్తుతం తన కెరీర్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది.ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది. నితిన్ 2002లో తేజ దర్శకత్వంలో వచ్చిన 'జయం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్ననితిన్ ఆ తర్వాత 'దిల్', 'సై' సినిమాలతో యూత్‌కు దగ్గరయ్యారు.

అయితే మధ్యలో వరుస ఫ్లాప్స్‌తో సతమతమవుతున్న సమయంలో 2012లో వచ్చిన 'ఇష్క్' ఆయన కెరీర్‌కు మళ్లీ ఊపిరి పోసింది. అదే ఊపులో 'గుండె జారి గల్లంతయ్యిందే', 'హార్ట్ ఎటాక్', 'అ ఆ', 'భీష్మ' వంటి విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని నిరూపించారు. ముఖ్యంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' నితిన్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. అలాగే 'భీష్మ' కూడా ఆయనకు పెద్ద హిట్‌గా నిలిచింది. అయితే ఆ తర్వాత వచ్చిన చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, ఈసారి కథల ఎంపికలో నితిన్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా, కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# భీమన్నను దర్శించుకున్న మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి




వేములవాడ (ప్రశ్న న్యూస్ ) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని మల్టీ జోన్--1 ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి (ఐపీఎస్) శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఐజీపీకి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రమాదేవి స్వామివారి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి పోలీసు అధికారులతో మాట్లాడుతూ, దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ, సిరిసిల్ల డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్‌లో ఐక్యతకు ప్రతీకగా ఘనంగా రంజాన్ వేడుకలు

**- సర్పంచ్ కనుకయ్యను ఘనంగా సన్మానించిన ముస్లిం సోదరులు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం,విలాసాగర్ గ్రామంలో రంజాన్ పండుగ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్‌ను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి పాల్గొన్న ఈ వేడుకలు గ్రామంలో సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. గ్రామస్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ రంజాన్ వేడుకలు ఐక్యత, స్నేహభావానికి చిరస్మరణీయంగా నిలిచాయి.

# ఈనెల 27 న ఘనంగా

## శ్రీ సీతా రామచంద్ర స్వామి తిరుక్కళ్యాణ మహోత్సవం

**- భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలి**

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్ ఆహ్వానం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి తిరుక్కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి సందర్భంగా, ఈ నెల 27వ తేదీ (27-03-2026) శుక్రవారం మధ్యాహ్నం 12:08 గంటలకు మిథున అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో స్వామి వారి దివ్య కళ్యాణం వేదమూర్తులు, భాగవతోత్తముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ పుణ్య సందర్భంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ, భక్తులందరూ పాల్గొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వీక్షించి, అన్నప్రసాదం స్వీకరించిదైవ కృప పొందాలని కోరారు. గ్రామ పాలకవర్గ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు. చేపట్టినట్లు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతిపట్ల సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**హనుమంతరాయ చౌదరి మరణం టీడీపీకి లోటు అని వ్యాఖ్య**



తిరుపతి(ప్రశ్న న్యూస్) అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీనియర్ నేత అయిన హనుమంతరాయ చౌదరి మరణం జిల్లాలో పార్టీకి లోటు అని వ్యాఖ్యానించారు. ఆయన మృతి కళ్యాణదుర్గం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు. వార్డు సభ్యుడిగా ప్రజాసేవను ప్రారంభించి, సర్పంచ్‌గా, మార్క్ ఫెడ్ చైర్మన్‌గా, 10 ఏళ్ల పాటు అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పని చేశారని సీఎం గుర్తు చేసుకున్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి హనుమంతరాయ చౌదరి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# రేకులపల్లి గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**- ఉగాది, రంజాన్ పండుగ నేపథ్యంలో దొంగతనం స్కెచ్**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ రేకులపల్లి గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం 9 ఇళ్లలో ఓ కిరాణా షాపులో దోపిడి అర్ధరాత్రి దాటంగానే దొంగలు దొంగతనం మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో అర్ధరాత్రి దొంగతనం జరిగింది. సుమారు తొమ్మిది ఇల్లు ఒక కిరణ్ షాప్ లక్ష్యంగా చేసుకొని జరిపిన దొంగతనం దొంగలకు బంగారు డబ్బు మాత్రమే కాకుండా చీరలు పప్పులు వంటివి దోసుకున్నట్టు తెలుస్తుంది. ఈ సంఘటనతో గ్రామస్తులు బయందోళనకు గురయ్యారు ఒకటి కాదు రెండు కాదు పది తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారంటే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది పెట్రోలింగ్ ఉదృతం చేస్తే తప్ప దొంగలు దొరకరంటున్నారు. స్థానికులు ఇకనైనా పోలీసులు మా ఊరి పై రాత్రిపూట కన్నేసి ఉంచాలని కోరుతున్నారూ. ఈ సంఘటన జరిగి ఇంతసేపు అయిన తర్వాత కూడా పోలీసులు రాకపోవడం ఎంతో బాధాకరం ఇక రాత్రుళ్ళు దొంగతనం ఇళ్లలో జరగకూడదనుకుంటే పోలీసులపైనే కాకుండా ఊరు గ్రామస్తులు కూడా శ్రద్ధ పెట్టి గస్తీ దళాలు ఏర్పాటు చేసుకొని సొంత గ్రామాన్ని ఎవరిది వారు రక్షించుకోవాలని కోరుతున్నారు. ఎంత దొంగతనం జరిగింది. మొత్తం ఎంత ఆస్తి నష్టం అయినట్టు ఇక పోలీసులు తేల్చాల్సి ఉంది.

# కిష్టాపూర్ ప్రధాన రహదారి పనుల కోసం నిధులు కేటాయించాలని ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన

**కొల్చారం మండలం బిజెపి నాయకులు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు ని కొల్చారం మండలం పార్టీ అధ్యక్షుడు పంతుల హరీష్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ మరియు చిన్నఘనపూర్, కొంగోడ్ గ్రామల అభివృద్ధి గురించి కలవడం జరిగింది అయితే ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామ హై వే రోడ్ నుండి శివాజీ విగ్రహం వరకు పంచాయతీరాజ్ ఏఈ తో మాట్లాడి రోడ్డు యొక్క వెడల్పును మరియు దూరాన్ని తెలియజేయాల్సిందిగా అలాగే ఇప్పుడు మంజూరు చేసిన పది లక్షలకు అదనంగా ఎంపీ లాండ్స్ నుంచినిధులు మంజూరు చేయించి ఇస్తానని కిష్టాపూర్ సర్పంచ్ కి తెలియజేయడం జరిగింది అలాగే చిన్న ఘనపూర్ లోని తాగునీటి సమస్యలకు కలిగిన కాలనీలకు బోర్లు వేయిస్తానని , చిన్న ఘనపూర్ గ్రామంలోని కురుమ సంఘానికి ఆధునికరణ కోసం అదనంగా ఎంపీ లాండ్స్ నుంచి నిధులు మంజూరు చేస్తానని తెలియడం జరిగింది , కొంగోడు పాఠశాల ప్రహరీ గోడ గురించి అదనంగా నిధులు కేటాయిస్తాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఎన్నారం యాదిగిరి , బిజెపి మండల ఉపాధ్యక్షుడు వడ్ల చంద్రశేఖర్,కిష్టాపూర్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గాప్రసాద్, యంబరి శేఖర్, కిష్టాపూర్ సర్పంచ్ స్వప్న ఉషయ్య, కిష్టాపూర్ ఉపసర్పంచ్ నిర్మల శేఖర్, కిష్టాపూర్ వార్డ్ మెంబర్ పసుల రేఖ యాదగిరి, నాగులగారి దుర్గా గౌడ్, తంగెళ్ల సత్యనారాయణ, వడ్ల బ్రహ్మచారి ఎంబరి శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు శివకుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు శనివారం కొల్చారం మండల పరిధిలో రాంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన నాలుగు లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు గ్రామంలో అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు గ్రామంలో ఎక్కడ మట్టి రోడ్డు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులు కోసం అందరితో కలిసి గ్రామానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సూచించారు అలాగే వేసవి కాలంలో ప్రజలకు దాహార్తించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తానని సూచించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ఇన్చార్జి మంత్రి కృషితో మండలంలో 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు జంగిటి పోచయ్య గోవర్ధన్ రెడ్డి మధు నెల్లి నర్సింలు గంగరాజు నాగేందర్ వార్డు సభ్యులు స్వరూప బాలమని సునీత రవి నాగరాజు తోపాటు పలువురు పాల్గొన్నారు.

# గ్యారంటీల పేరిట గద్దెనెక్కి.. రైతుల్ని, గల్ఫ్ బాధితుల్ని నట్టేట ముంచారు

**ఇందూర్ పై కాంగ్రెస్ సర్కార్ వివక్ష.. ఇది పక్కా 'దగాకోరు' బడ్జెట్"**

**దినేష్ పటేల్ కులాచారి, జిల్లా అధ్యక్షులు**




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై ఈరోజు బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ గ్యారంటీల పేరుతో గద్దెనెక్కి, ఇప్పుడు ఆ 'ఆరు గ్యారంటీల'ను పాతాళంలో పాతేసిన దగాకోరు బడ్జెట్. పేదలను నట్టేట ముంచి, సకల జనులనూ నిరాశలో నెట్టేసిన బడ్జెట్ లా ఉంది. గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. బడ్జెట్‌లో గల్ఫ్ బాధితులకు చిల్లిగవ్వ కేటాయించకపోవడం వారికి ద్రోహం చేయడమే అన్నారు. గతంలో టీఆర్ ఎస్ ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రూ.300 కోట్లు వెచ్చించి మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించలేరా అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపు చక్కెర కర్మాగారాలను తెరిపిస్తామని ఎన్నికల సందర్భంగా హామీనిచ్చారు కానీ, నేటి బడ్జెట్లో దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం జిల్లా రైతాంగాన్ని మోసం చేయడమే, మూసీ రివర్ ఫ్రంట్‌కు రూ. 1,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఎందుకు కేటాయించలేదు.? అభివృద్ధి కేవలం హైదరాబాద్‌కే పరిమితమా.?ఉస్మానియా యూనివర్సిటీకి రూ. 1,000 కోట్లు ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్‌లోని 'తెలంగాణ యూనివర్సిటీ' అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం వివక్ష కాదా.?బడ్జెట్‌లో ఆదిలాబాద్ విమానాశ్రయం గురించి ప్రస్తావించిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క , ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జక్రాన్‌పల్లి విమానాశ్రయాన్ని ఎందుకు పట్టించుకోలేదు.?ఈ బడ్జెట్ ఇందూర్ జిల్లా రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులోని ప్యాకేజీ 21, 22 పనులకు, అలాగే మంచిప్ప (మాసాని) రిజర్వాయర్‌కు ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది అన్నారు. ఇటీవల ఇందూర్ కు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ తాజా బడ్జెట్‌లో దాని ప్రస్తావనే లేదు" అన్నారు. గారడీ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ బడ్జెట్‌లో మాత్రం ప్రజల గొంతు కోసింది. ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, యువత వ్యతిరేక బడ్జెట్. ఇందూర్ జిల్లా అభివృద్ధికి, మూతపడిన చక్కెర ఫ్యాక్టరీకి, తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపిన ఈ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు ఈ నెల 23-న ఉదయం 10:00 గంటలకు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మీనారాయణ, ఓం సింగ్ నాయక్,పుట్ట వీరేందర్, బొబ్బిలి వేణు,ఇందూర్ సుధా, గడ్డం రాజు,అంబదాస్ రావు,ఆనంద్ విజయ్ కృష్ణ, ఆనంద్, బుల్లెట్ శీను తదితరులు పాల్గొన్నారు

# వినుకొండలో ఘనంగా రంజాన్ వేడుకలు

**ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న: జీవి ఆంజనేయులు**



వినుకొండ (ప్రశ్న న్యూస్)పట్టణంలో రంజాన్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ ఆంజనేయులు వినుకొండలో ఈద్గా నిర్మాణం పూర్తి చేయడానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఈ ఏడాది రూ. 45 లక్షలతో ఈద్గా ప్రహరీ నిర్మాణం చేపట్టామన్నారు. రానున్న ఏడాదిలో మరో 25 లక్షల రూపాయలతో ఈద్గా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. ఈద్గా నిర్మాణానికి ఎంత ఖర్చు అయినా అందులో సగం తన సొంత డబ్బులతో భరిస్తానని జీవీ ఆంజనేయులు ప్రకటించారు. ఈద్గా నిర్మాణం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు.

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తన గెలుపులో ముస్లిం సోదరుల పాత్ర ఎంతో ఉందని గుర్తుచేసుకుంటూ, వారి అభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇమాములు, మౌజములకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

### ఆప్యాయతతో పలకరింపు

వినుకొండ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన, ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా వినుకొండలో ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈద్గా అభివృద్ధిపై ఇచ్చిన హామీలతో జీవీ. ఆంజనేయులు మరోసారి ముస్లిం సోదరుల మనసు గెలుచుకున్నారు.

# ఎమ్మెల్యే ఫ్లెక్సీ పెట్టు అక్రమ నిర్మాణం కట్టు

- అమీన్ పూర్ సర్కిల్లో అక్రమ నిర్మాణాల పరంపర
- ఫిర్యాదులు చెత్తబుట్ట దాఖలు ప్రజావాణి పేరుకేనా.?
- రాజకీయ నాయకుల అండదండతో జోరుగా అక్రమ నిర్మాణాల వ్యవహారం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోని ఉన్నతాధికారులు
- రాజకీయ నాయకుల పేరుతో జోరుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అమీన్పూర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అధికార యంత్రాంగం కళ్లముందే నిబంధనలను ధిక్కరించి నిర్మాణాలు సాగుతుండగా చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ నాయకుల ఆశీస్సులు, మామూళ్ల సంస్కృతి, బాధ్యతారాహిత్యం అన్ని కలిసి ఈ అక్రమాల సామ్రాజ్యాన్ని మరింత బలపరుస్తున్నాయనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. అమీన్పూర్, బీరంగూడ, శివాలయం కమాన్ పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రహదారులపై ఆక్రమణలు, పార్కింగ్ స్థలాలను కూడా నిర్మాణాలుగా మార్చడం, నివాస ప్రాంతాల్లో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ కాంప్లెక్సులు నిర్మించడం వంటి ఘటనలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం, నీటి పారుదల లోపాలు వంటి అనేక సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. బీరంగూడలోని బ్యాంకు కాలనీ, శివాలయం కమాన్ ప్రాంతంలో హౌస్ నెంబర్ 6-1111/జి-1 వద్ద జరుగుతున్న భారీ నిర్మాణం ఈ వ్యవహారానికి నిదర్శనంగా నిలుస్తోందని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్లాట్ నెంబర్ 381 సాయి రాజేశ్వరి అమీన్పూర్ రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా రెండు భారీ అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నాయని రహదారి మీదకే విస్తరించిన ఈ నిర్మాణం స్థానికుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తోందని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారులది ఎప్పుడు ఒకే మాట..

జిహెచ్ఎంసి పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారుల స్పందన మాత్రం ఒకే విధంగా ఉంటోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "నోటీసులు ఇచ్చాం, త్వరలో చర్యలు తీసుకుంటాం" అనే మాటలకే పరిమితం అవుతుందని అంటున్నారు. కానీ ఆ చర్యలు ఎప్పుడు.? ఎవరిపై.? ఎలా.? అనే ప్రశ్నలకు సమాధానం లేకుండానే కాలం గడుస్తోందని విమర్శిస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, అక్రమ నిర్మాణాలు కొనసాగడానికి ప్రధాన కారణం మామూల్ల వ్యవస్థ. నిర్మాణ దారులు అధికారులకు భారీగా లంచాలు చెల్లించడం వల్లే వారు కళ్లుమూసుకుని చూస్తున్నారని అంటున్నారు. కొందరు రాజకీయ నాయకులు కూడా ఈ వ్యవహారంలో పరోక్షంగా భాగస్వాములయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి కనుసైగలతోనే నిర్మాణాలు అడ్డంకులు లేకుండా సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీ నష్టం వాటిల్లుతోందని నిపుణులు చెబుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగితే, డెవలప్‌మెంట్ ఛార్జీలు, పన్నులు ప్రభుత్వ ఖజానాకు చేరవు. దీని వల్ల ప్రజా అభివృద్ధి పనులకు నిధులు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### నిబంధనలు ఉల్లంఘిస్తే నష్టమే..



మున్సిపల్ శాఖలో పట్టణాభివృద్ధి నిబంధనలు ప్రజల భద్రత, సౌకర్యం కోసం రూపొందించబడినవే. కానీ వాటిని ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు పెరిగే అవకాశముంది. అగ్ని ప్రమాదాలు, భవనాల కూలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఇంజనీర్లు చెబుతున్నారు. అయినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆశ్చర్యకరమని ప్రజలు పేర్కొంటున్నారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలో ఈ సమస్య కొత్తది కాదు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చినప్పటికీ, అవి కొంతకాలం తర్వాత మళ్లీ మామూలు స్థితికి చేరుకున్నాయి.

### ఎప్పుడు తాత్కాలిక చర్యలేనా.?

అమీన్పూర్ సర్కిల్ పరిధిలో తాత్కాలికంగా కొంత కఠిన చర్యలు తీసుకున్నట్టు చూపించి, తర్వాత మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతుందని విమర్శలు చాలా ఉన్నాయి. మున్సిపల్ అధికారుల తీరుపై స్థానిక ప్రజలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారు. "ఇంకా ఎంతకాలం ఇలా చూస్తూ ఉండాలి.? నిబంధనలు పాటించే వారికే నష్టం, ఉల్లంఘించే వారికి లాభమా.?" అని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సివిల్ సొసైటీ సంస్థలు కూడా ఈ అంశంపై స్పందించాయి. పారదర్శకత కోసం ఆన్‌లైన్‌లో అనుమతుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఫిర్యాదులకు త్వరితగతిన స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు డ్రోన్ సర్వేలు నిర్వహించాలని కూడా ప్రతిపాదిస్తున్నారు. ఇకపోతే, కొన్ని సందర్భాల్లో కోర్టుల జోక్యం వల్లే చర్యలు వేగవంతం అవుతున్నాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు కూడా అవసరమైతే న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించాలని సూచిస్తున్నారు. పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పి ఐ ఎల్) ద్వారా సమస్యను కోర్టు దృష్టికి తీసుకెళ్లవచ్చని అంటున్నారు. ఈ నేపథ్యంలో, అమీన్పూర్ సర్కిల్‌లోని అక్రమ నిర్మాణాల వ్యవహారం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఒక పరీక్షగా మారింది. నిబంధనలు ఉల్లంఘించి చాలావరకు చెరువులకు సంబంధించిన ఎఫ్ టి ఎల్ లలో లేదా బఫర్ జోన్ లలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షలలో లంచాలు తీసుకొని కోట్లకు పడగలెత్తారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హైడ్రా అధికారులు కూడా ఇక్కడ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని స్థానికులు గతంలో విమర్శించారు. మరి ఇప్పుడు రేవంత్ సర్కార్ ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

## హుజూరాబాద్ బీఆర్ఎస్‌లో ముదురుతున్న సెగ

- పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నేతల తిరుగుబాటు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హుజూరాబాద్ నియోజకవర్గ రాజకీయం మరోసారి హీటెక్కింది. గత కొంతకాలంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరును వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇప్పుడు పార్టీని వీడేందుకు సిద్ధమైంది. నిన్న రాత్రి జమ్మికుంటలో సుమారు వంద మందికి పైగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు అత్యవసరంగా రహస్య సమావేశం నిర్వహించడం నియోజకవర్గంలో సంచలనంగా మారింది. ఈ సమావేశానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. కౌశిక్ రెడ్డి పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడుతున్న వారిని విస్మరిస్తున్నారంటూ నేతలు ఈ భేటీలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత అజెండాను అమలు చేస్తూ పార్టీ ప్రతిష్ఠను మంటగలుపుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం సాధ్యం కాదని వారు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ అసమ్మతి సెగ ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల వైపు దారితీస్తోంది. సమావేశమైన నేతల్లో మెజారిటీ సభ్యులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే జిల్లా మంత్రి, కాంగ్రెస్ ముఖ్య నేతలతో వీరు సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, హుజూరాబాద్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు పెద్ద ఊరటనిస్తున్నాయి. త్వరలోనే భారీ సంఖ్యలో కౌశిక్ రెడ్డి వ్యతిరేక వర్గం హస్తం గూటికి చేరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రం చేస్తాం

-ఇజ్రాయెల్ రక్షణ మంత్రి



జెరూసలేం (ప్రశ్న న్యూస్) ఇరాన్‌పై వచ్చేవారం దాడులు మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త వైమానిక దాడులు ఉద్ధృతం చేస్తామని కాట్జ్ తెలిపినట్లుగా ఇజ్రాయెల్ పత్రిక ఒకటి తెలిపింది. ఇరాన్ పాలకులు, ఆ దేశానికి ఆదాయవనరుగా ఉన్న మౌలిక సదుపాయాలపై తమ రెండు దేశాలు జరిపే దాడులు మరింత పెరుగుతాయని అన్నారు. ఈ యుద్ధం లక్ష్యాలను సాధించేవరకు ఆపేది లేదని కాట్జ్ స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు, అమెరికా ప్రయోజనాలకు పొంచి ఉన్న ముప్పు తొలగిపోయే వరకు ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లు, వ్యూహాత్మక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇరాన్‌పై క్రమంగా సైనిక చర్యను తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ మంత్రి నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఇరాన్ నుంచి అణుముప్పును తొలగించడం, దాని సైనిక సామర్థ్యాలను దెబ్బతీయడం, ఆ దేశ ప్రజలకు స్వేచ్ఛను కల్పించడమే తమ ముందున్న లక్ష్యాలని అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ అన్నారు.

## జయం మనదే

- ఇక వరసగా బీజేపీ అగ్ర నేతల పర్యటనలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు సిద్ధమవుతుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. మొత్తం మూడు వందల వార్డులకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇందులో విజయం సాధించేందుకు బీజేపీ ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించింది. గత కార్పొరేషన్ ఎన్నికల్లోనూ దాదాపు నలభైకి పైగా వార్డులను గెలుచుకోవడంతో రెట్టించిన ఉత్సాహంతో ఈసారి కూడా అదే స్థాయిలో డివిజన్లను గెలుచుకోవాలని బీజేపీ భావిస్తుంది. ఇందుకోసం ముందు నుంచే వ్యూహాలను మొదలు పెట్టింది.
ఇందుకోసం ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే హైదరాబాద్ కు రానున్నారు. కేరళ పర్యటనకు వచ్చిన సందర్భంగా మార్గ మధ్యంలో హైదరాబాద్ లో ఆగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. అయితే దీనిపై ఇంకా తేదీలు ఖరారు కాలేదు. పరేడ్ గ్రౌండ్స్ లో ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ భారీ బహిరంగ సభకు హైదరాబాద్ నలుమూలల నుంచి కార్యకర్తలను ప్రజలు సమీకరించాలని నిర్ణయించారు. మోదీ రాకతో మరింత బీజేపీ విజయావకాశాలు మెరుగు పడతాయని నేతలు అంచనా వేస్తున్నారు.

### - మూడు కార్పొరేషన్ల పరిధిలో

కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలో మూడు వందల డివిజన్లున్నాయి. అయితే ముందు నుంచే అభ్యర్థుల ఎంపిక చేసి వారిని జనంలోకి పంపాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆలోచిస్తుంది. ఇందుకోసం ప్రత్యేకంగా నగరంలో సర్వేలు కూడా చేయిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ నగరంలో బీజేపీకి కొంత పట్టు ఉండటంతో దానిని నిలుపుకునే దిశగా బీజేపీ ఈ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇక వరసగా కేంద్ర మంత్రులను కూడా హైదరాబాద్ కు రప్పించి వివిధ పనులను ప్రారంభించాలని, తద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు ప్రారంభించింది. ఇక వరస బెట్టి మోదీ నుంచి కేంద్ర మంత్రులు హైదరాబాద్ కు రానున్నారని తెలిసింది.

## కబ్జా చేసి ఫామ్ హౌస్ కడితే కచ్చితంగా కూల్చివేస్తాం

- హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ మంత్రి మహేందర్ రెడ్డి ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కానీ ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఫామ్ హౌస్ కడితే అది ఎవరిదైనా కచ్చితంగా కూల్చివేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడిన ఆయన, చెరువులు, కుంటల కబ్జాల వెనుక ఎంతటివారు ఉన్నా వదిలి పెట్టబోమని హెచ్చరించారు. దుర్గం చెరువు విషయానికి వస్తే హైడ్రా రాకముందే అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నల్లకుంట, మాసాబ్ ట్యాంకు, కృష్ణానగర్ ఇలా పలు ప్రాంతాల్లో కబ్జాలు జరిగాయని, అన్నింటిపై దృష్టి సారించామని తెలిపారు. కబ్జాదారులను వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ప్రజలు నివసించే ప్రాంతాలను మాత్రం ముట్టుకోబోమని హామీ ఇచ్చారు. హైడ్రా దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హైడ్రాకు రెఫరెండంగా జరిగిందని వ్యాఖ్యానించారు. హైడ్రాపై విమర్శలు, ఆరోపణలు చేసిన వారికి వ్యతిరేకంగా ఈ ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. ఇళ్లు కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఇప్పుడు కాకపోయినా ఏదో ఒకరోజు ప్రతి ఒక్కరు హైడ్రాను మెచ్చుకుంటారని రంగనాథ్ అన్నారు.

## విజయానికి బ్రేకులు

- ఆస్తుల వివాదం.. అధికారానికి మళ్లీ దూరం చేయనుందా.?



అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్ విజయమ్మ తన కుమారుడు వైఎస్ జగన్ రాజకీయ భవిష్యత్ కు అడ్డుకట్ట వేసే అవకాశాలున్నాయి. ఆస్తుల పంచాయతీని జనంలోకి తీసుకు రావడమే కాకుండా జగన్ మరింత పలుచనగా మారిపోతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. వైఎస్ విజయమ్మ తొలి నుంచి షర్మిలకు మద్దతుగానే నిలుస్తున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఉన్నఆస్తుల పంపకం జరిగిపోయిందని, అయితే తర్వాత జగన్ తాను సంపాదించుకున్న ఆస్తుల్లోనూ వాటాలు అడిగితే ఎలా అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం వరకూ ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని వైఎస్ విజయమ్మ మరో లేఖ రాసిన నేపథ్యంలో ఆస్తుల వివాదం మరొకసారి తెరలేచింది. ఆస్తులను నలుగురు మనుమలుకు సమానంగా పంచాలని వైఎస్సార్ ఉద్దేశ్యమని, ఇది ఆయన ఆదేశం కూడా నని విజయమ్మ చెప్పుకొచ్చారు. ఎంవోయూలో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని కూడా వైఎస్ విజయమ్మ బహిరంగ లేఖ రాశారు. . జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారంటూ చేసిన వ్యాఖ్యలు జగన్ ను రాజకీయంగా ఇబ్బందులు పెట్టేవే. అయితే వైసీపీ నేతలు మాత్రం తాను సంపాదించుకున్నఆస్తులు చెల్లెళ్లకు ఎవరైనా ఇచ్చారా? అని వైసీపీ నేతలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన ఆస్తులను చెల్లెలు విమలమ్మకు ఎందుకు ఇవ్వలేదని నిలదీస్తున్నారు. అలాగే బ్రదర్ అనిల్ కూడా తన సోదరికి ఆస్తులు రాసిచ్చారా? అని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు కష్టాల్లో ఉన్న సమయంలో ఇలా బయటకు వచ్చి జగన్ ను రాజకీయంగా ఇబ్బంది పెట్టడం సరికాదని విజయమ్మకు సరికాదని అంటున్నారు. అంతకు ముందు కూడా ఎన్నికల సమయంలో కడప ఎంపీగా షర్మిలను గెలిపించాలని విజయమ్మ అమెరికా నుంచి వీడియో విడుదల చేశారని, ఇప్పుడు మళ్లీ ప్రత్యర్థులు లాభపడేలా వ్యవరహించడమేంటని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద తల్లీ కొడుకుల ఆస్తుల వివాదం రాజకీయంగా జగన్ కు నష్టం చేకూర్చే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588